తీన్మార్
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463


# తీన్మార్


నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 300 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 13 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

2 లో..

### ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంగ్లీష్ మాకేం అర్థం కాలేదు

ఛలో నల్గొండ ఒత్తిడి కారణంగానే కృష్ణా నది ప్రాజెక్టు తీర్మాణాన్ని ప్రవేశపెట్టబోతోంది కాంగ్రెస్


మీడియా చిట్ చాట్ లో ఆసక్తికర వాఖ్యలు చేసిన కేటీఆర్

2 లో..

### ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన ప్రభుత్వం

44 నుంచి 46 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం

జీవో విడుదల చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి




2 లో..

### ధరణి తప్పిదాలను వెలికి తీస్తున్నాం

అధికారులపై కూడా చర్యలు ఉంటాయి

రిపోర్టు పరిశీలించిన తర్వాత ప్రజల ముందు ఉంచుతాం

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

2 లో..

### దేశ రాజధానిలో రైతు సంఘాల బహిరంగ సభలు నెల రోజుల పాటు నిషేధం

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఢిల్లీ పోలీసులు



# హుక్కాపై నిషేధం

రాష్ట్ర ప్రభుత్వ సంచలన నిర్ణయం

బిల్లును ఆమోదించిన అసెంబ్లీ

మూజువాణి ఓటుతో ఏకగ్రీవం

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. హుక్కాపై నిషేధం విధించింది. తెలంగాణలో హుక్కా కేంద్రాలను నిషేదించే సవరణ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున మంత్రి శ్రీధర్ బాబు బిల్లు ప్రవేశ పెట్టగా సభ ఆమోదించింది. బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు సభకు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు.

2

# కృష్ణా జలాలపై కీలక చర్చకు కేసీఆర్ రాలేదేం..?

## ఐక్యత చాటాల్సిన ప్రతిపక్ష నేత ఎక్కడ



సభలో లేకపోవడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమే

ఈ సమయంలో ఫాంహౌస్‌లో ఉండడం కరెక్ట్ కాదు

ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాలపై కీలక చర్చ జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష నేత కేసీఆర్ సభలో లేకపోవడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన ఫాంహౌస్ లో ఉండడం కరెక్ట్ కాదన్నారు. ఆయన సీట్లో పద్మారావు కూర్చున్నారని, ఆయనకు ప్రతిపక్ష నేత పదవి అప్పగించి ఉంటే బాగుండేదని అన్నారు. ఆయన నిఖార్సయిన ఉద్యమ కారుడని ప్రశంసించారు. తెలంగాణ సమాజానికి నీళ్లు ప్రాణ ప్రదమని, దక్షిణ తెలంగాణ జిల్లాలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. కరీంనగర్ నుంచి తరిమేస్తే పాలమూరుకు వచ్చారని, గెలిపిస్తే ఆ ప్రాంతానికి లబ్ధి

మిగతా 2 లో




### గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి

విద్యార్థుల మృతికి ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి

మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఆత్మహత్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్

మిగతా 2 లో


### రాష్ట్రంలో 27 మంది జెడ్పీ సీఈవోలను బదిలీలు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం




2

### విడుదలైన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల తుది కీ



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): భారత దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల తుది కీ విడుదలైంది. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఈ పరీక్షలను నేషనల్

మిగతా 2 లో



2

### రాజకీయాల్లోకి రానున్న కబడ్డీ ప్లేయర్, అర్జున అవార్డు గ్రహీత దీపక్ హుడా

# హుక్కాపై నిషేధం

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో హుక్కా పార్లర్లపై నిషేధం విధిస్తూ రూపొందించిన బిల్లును తెలంగాణ శాసనసభ సోమవారం ఆమోదించింది. సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం 2003 సవరణ బిల్లు ఎలాంటి చర్చ లేకుండా మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ఈ రోజు సభ సమావేశమైన వెంటనే, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తరపున శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను (ప్రకటనల నిషేధం మరియు వాణిజ్యం మరియు వాణిజ్యం, ఉత్పత్తి, సరఫరా మరియు పంపిణీని నియంత్రించడం తరలించారు. తెలంగాణ సవరణ బిల్లు 2024. బిల్లు యొక్క లక్ష్యాలు మరియు లక్ష్యాలను వివరిస్తూ, హుక్కా పార్లర్లు యువ తరానికి కలిగిస్తున్న హానిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే నిషేధించాల్సిన అవసరం ఉ



ందని ప్రభుత్వం భావించిందని అన్నారు. పార్లర్లపై నిషేధం విధిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోగా, కేబినెట్ ఆమోదం తెలిపింది. యువత, కళాశాలకు వెళ్లే విద్యార్థులు హుక్కాకు బానిసలుగా మారుతున్నారని, ఈ పరిస్థితిని నిర్వాహకులు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. సిగరెట్ తాగడం కంటే హుక్కా తాగడం చాలా హానికరమని మంత్రి సభలో వ్యాఖ్యానించారు. దాదాపు 200 పఫ్‌లు కలిగిన ఒక గంట హుక్కా సిగరెట్ కంటే 100 రెట్లు ఎక్కువ హానికరం. హుక్కాలో బొగ్గును ఉపయోగించడం వల్ల ఆ పొగలో కార్బన్ మోనాక్సైడ్, హెవీ మెటల్స్ మరియు క్యాన్సర్ కారకాలు అనే రసాయనాలు ఉంటాయి. పొగ హుక్కా స్మోకర్లకే కాదు, పాసివ్ స్మోకర్లకు కూడా హానికరం. హుక్కా పార్లర్‌లు, బార్‌లు బహిరంగ ప్రదేశాల్లో ఆరోగ్యానికి హాని కలిగిస్తున్నాయని ఆయన అన్నారు.

## రాష్ట్రంలో 27 మంది జెడ్పీ సీఈవోలను బదిలీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా పలుశాఖల్లో భారీ ఎత్తున బదిలీలు చేసింది ప్రభుత్వం. 27 మంది జెడ్పీ సీఈవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వెయిటింగ్ లో ఉన్న పలువురికి స్థానచలనం కల్పించారు. ఎక్సైజ్ శాఖలో పలువురు సూపరింటెండెంట్లకు స్థానచలనం కలిగించింది. ఎన్నికల సమయంలో ఈసీ సూచన మే- రకు ఎక్సైజ్ సూపరింటెండెంట్లను బదిలీ చేసిన విషయం తెలిసిందే. వారందరికీ మరో మారు బదిలీలు జరిగాయి.

జెడ్పీ సీఈవోల పేరు ప్రస్తుత స్థానం బదిలీ స్థానం

1. ఎంఏ రజాక్ మెదక్ (డీపీఈవో) నిర్మల్
2. సత్యనారాయణ శంషాబాద్(డీపీఈవో) జగిత్యాల
3. అనిత సూర్యాపేట (డీపీఈవో) జనగాం
4. లక్ష్మీనాయక్ వరంగల్ రూరల్ (డీపీఈవో) సూర్యాపేట
5. సైదులు మహబూబ్ నగర్ (డీపీఈవో) యాదాద్రి
6. ఉజ్వలా రెడ్డి హైదరాబాద్-2 (టీఎస్‌బీసీఎల్) సరూర్ నగర్(డీపీఈవో)
7. క్రిష్ణ ప్రియ జనగాం (డీపీఈవో) శంషాబాద్
8. ఫయాజుద్దీన్ నాగర్ కర్నూల్ (డీపీఈవో) మేడ్చల్
9. నవీన్ కుమార్ యాదాద్రి (డీపీఈవో) మల్కాజిగిరి
10. విజయ్ భాస్కర్ మేడ్చల్(డీపీఈవో) వికారాబాద్
11. నవీన్ చంద్ర వికారాబాద్ (డీపీఈవో) సంగారెడ్డి
12. గాయత్రి సంగారెడ్డి (డీపీఈవో) నాగర్ కర్నూల్
13. అరుణ్ కుమార్ మల్కాజిగిరి (డీపీఈవో) గద్వాల
14. రవీందర్ రావు సరూర్‌నగర్(డీపీఈవో) వనపర్తి (టీఎస్‌బీసీఎల్)

## విడుదలైన జేఈఈ మెయిన్ తొలి విడత పరీక్షల తుది కీ

మొదటి పేజీ తరువాయి

టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించింది. ఇవాళ తుది కీని విడుదల చేసింది. త్వరలోనే ఫలితాలను రిలీజ్ కానున్నాయి. జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్-1 పరీక్షలకు 12,95,617 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 12,25,529 మంది హాజరయ్యారు. తుది కీ కోసం %ట్ట్రజూం://యవవమ్ఖఅఅ.త్ఖు.ఖఎ.అఅ%./ వెబ్‌సైట్‌ను లాగిన్ కావాల్సి ఉంటుంది.

## గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై అసెంబ్లీలో చర్చించాలి





మొదటి పేజీ తరువాయి

కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదులో దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ ఎదుట గురుకుల విద్యార్థుల ఆత్మహత్యలపై బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విద్యాసంస్థల్లో చదువుతున్న 60 లక్షల మంది పేద విద్యార్థులు బాల్యంలోనే సమాధులయ్యే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని విమర్శించారు. ఉన్నత విద్యావంతులు కావాల్సిన పేద విద్యార్థులు ఉరితాళ్లకు బలవుతున్నారన్నారు.విద్యార్థుల వం- ్సస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రిని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ముఖ్యమంత్రి స్పందించి అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు.ప్రతి గురుకుల పాఠశాలలో సైకాలజిస్టులను నియమించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. అధిపత్య వర్గాల పిల్లలు చదివే అంతర్జాతీయ స్థాయి పాఠశాలలో ప్రతి వందమంది విద్యార్థులకు ఒక సైకాలజిస్టు ఉంటారన్న అయన పేద విద్యార్థులు చదివే విద్యాలయాల్లో కౌన్సిలర్లను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు.గురుకులాలు జైలు కన్నా దారుణంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం, వసతులు అందడం లేదన్నారు. గత ప్రభుత్వం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతామన్న హామీ ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.గత ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసినట్లే కొత్త ప్రభుత్వం కూడా చేస్తుందని విమర్శించారు. మృతుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తున్న ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. గురుకులాల ఉద్యోగులకు జీతాలు రాకపోవడం శోచనీయమన్నారు. సంక్షేమ శాఖలకు మంత్రులు లేకపోతే లక్షలాది మంది విద్యార్థులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు మంత్రులను ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేవలం డబ్బున్న శాఖలకే మంత్రులను కేటాయిస్తారా పేదల సంక్షేమం ముఖ్యమంత్రికి పట్టదా అని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల కంటే, సంక్షేమ గురుకులాల్లో చదివే పేద బిడ్డల ప్రాణాలకు గ్యారంటీ ఇవ్వాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థినిల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అన్ని సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సైకాలజిస్ట్ లను నియమించి, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు.

## నేడు అధికార కాంగ్రెస్ నేతల కాళేశ్వరం సందర్శన

### అక్రమాలను బయటపెట్టడమే లక్ష్యంగా యాత్ర.. వేలకోట్లు నీటి పాలయ్యాయని నేతల ఆరోపణ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరంప్రాజెక్ట్ లోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణ లోపాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు నేరుగా పరిశీలించనున్నారు. దాదాపు 80 మంది ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి ఆయన మంగళవారం మేడిగడ్డ బ్యారేజీ వద్దకు రానున్నారు. బ్యారేజీలో నిర్మాణ లోపాలు, కుంగుబాటుకు కారణాలను అధికారులు ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నారు. ముఖ్యమంత్రి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున రావడంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో మరింత అప్రమత్త మయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లోభాగంగా నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్ట్ దెబ్బతిన్న ప్రాంతాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. మంగళవారం పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు కలిసి ఆయన స్వయంగా బ్యారేజీని పరిశీలించ నున్నారు. ప్రజల సమక్షంలోనే అధికారులు బ్యారేజీ దెబ్బతినడానికి కారణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించనున్నారు. శాసససభలో నీటిపారుదలశాఖపై శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం... అందులో మేడిగడ్డ లోపాలను ప్రత్యేకంగా ఎత్తిచూపింది. నీటిపారుదల శాఖలో అవినీతి, అక్రమాలపై చర్చించనుంది.సభలో తాము చెప్పినవన్నీ నిజాలే అని నిరూపించేందుకే ఎమ్మెల్యేల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ సందర్శించనున్నారు. కేవలం పేపర్ పై మాటలు చెప్పడం కాదని....తాము చేసిన ఆరోపణలను రుజువులతో సహా నిరూపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి గత సమావేశాల్లోనే సవాల్ విసిరారు. నీటిపారుదలశాఖపై జరిగే చర్చలో ప్రతిపక్షనేత కేసీఆర్ సైతం పాల్గొనాలని రేవంత్ రెడ్డి కోరారు. మేడిగడ్డ సందర్శనకు



కేసీఆర్ తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంతా రావాలని ఆయన రేవంత్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులంతా మేడిగడ్డ సందర్శనకు రానుండటంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. సరిహద్దు ప్రాంతం చత్తీస్ ఘడ్ లో మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉండటంతో మూడు అంచెల భద్రత ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి , మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చే మార్గంలో కల్వర్టులు, రహదారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లాలో పర్యటిస్తుండటంతో పె÷-దదఎత్తున అభిమానులు తరలివచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. స్పెషల్ పోలీసులు అటవీప్రాంతంలోని గ్రామాలను జల్లెడపడుతున్నారు. మేడిగడ్డ సందర్శన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రజాపాలన పేరిట సీఎం రేవంత్ రెడ్డి వారితో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నారు. కేసీఆర్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ఇప్పటికే విమర్శలు వచ్చాయి. అదంతా మేడిపండు చందంగా మారిందని తేలింది. కమీషన్ల కోసం నిర్మించారి కాంగ్రెస్ ఆరోపిస్తోంది. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ప్రాజెక్ట్ లో భారీ లోపాలు బయటపడ్డాయి. అయితే వాటిని భూతద్దంలో చూపి ప్రజలను భయపెడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడ్డారు. కనీసం ఇప్పటి వరకు టెక్నికల్ ఎంక్వైరీ కమిటీ ఎందుకు వేయలేదని వారు ప్రశ్నించారు. కేవలం ప్రాథమిక విచారణ ఆధారంగానే ప్రాజెక్టుపై రాజకీయం చేస్తూ దీన్ని పక్కన పెట్టే కుట్రలకు ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. కృష్ణానదిపై నిర్మించిన ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 13న నల్గొండలో బీఆర్ ఎస్ బహిరంగ సభ ఏర్పాటు చేసిన రోజే..కావాలని సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డపై దండయాత్రకు వెళ ్నారని వారు ఆరోపించారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజాభవన్‌లో ఆదివారం ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అసెంబ్లీలో ఇరిగేషన్‌పై శ్వేతపత్రం విడుదల నేపథ్యంలో ప్రజా ప్రతినిధుల సమావేశం ప్రత్యేకత సంతరించుకుంది. కృష్ణా జలాలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ దాదాపు గంటకుపైగా జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంత్రి ఉత్తమ్ వివరించారు. ఉమ్మడి రాష్ట్రానికి కృష్ణ జలాల్లో వాటా శాతం ఎంత.. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ వాటా శాతం ఎంత ఉంది. గూగుల్ మ్యాప్ ద్వారా కృష్ణ పరివాహక ప్రాంతంలోని ప్రాజెక్టుల వివరాలను అధికారులు, మంత్రి ఉత్తమ్ వివరించారు. తెలంగాణలో కృష్ణ పరివాహక ప్రాంతం 68 శాతం ఉన్నా, రాష్ట్ర విభజన తర్వాత కేవలం 33 శాతం నీటి వాటాకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎలా ఒప్పందం చేసుకుంది. శ్రీశైలం నుంచి గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం అనుమతులు లేకుండా చేపట్టిన ప్రాజెక్టులను గూగుల్ మ్యాప్ ద్వారా మంత్రి ఉత్తమ్ వివరించారు.

## ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంగ్లీష్ మాకేం అర్థం కాలేదు

హైదరాబాద్, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడి వేడిగా కొనసాగుతున్నాయి. అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ ప్రెజెంటేషన్ మొత్తం ఇంగ్లీష్ లోనే ఉందని, ఆయన తెలుగులో మాట్లాడకుండా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారని, ఆయన మాట్లదేది మాకే అర్థం కావడం లేదు, తెలంగాణ ప్రజలకు ఏం అర్థంమౌతుందని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉంటే కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ తెలంగాణ అసెంబ్లీలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టడంపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన ఛలో నల్గొండ ఎఫెక్ట్ కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా మంగళవారం నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన ఛలో నల్గొండ ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు.

## ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచిన ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గవర్నమెంట్ ఉద్యోగ నియామకాల మీద కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ నియామక పరీక్షల వయోపరిమితిని 44 నుంచి 46 ఏళ్ళకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి సోమవారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జీవో విడుదల చేశారు. గ్రూప్ 1 సహా ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 46 ఏళ్లకు పెంచారు. అయితే యూనిఫామ్ సర్వీసులకు దీనిని నుంచి మినహాయింపునిచ్చింది. ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఒకటో తారీఖు గడిచి 11 రోజులవుతున్నా ఇప్పటికీ ఆ విషయమే చెప్పడం లేదు. మెగా డీఎస్సీ ఊసే ఎత్తడంలేదు. నోటిఫికేషన్లు ఆలస్యమవుతుందని కావచ్చు.. ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ ను మరో రెండేండ్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ధరణి తప్పిదాలను వెలికి తీస్తున్నాం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి తప్పిదాలను వెలికి తీస్తున్నామని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. అధికారులపై కూడా చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. అన్ని జిల్లాల్లో ఎంక్వైరీ చేస్తున్నామని, ప్రభుత్వ రిపోర్టు పరిశీలించిన తర్వాత ప్రజల ముందు ఉంచుతామన్నారు. మంగళవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..ధరణి సమస్యలపై కమిటీ స్పీడ్ గా పనిచేస్తుందన్నారు. రెండు నెలల్లో ఎన్నో సమస్యలను గుర్తించిందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల బీఆర్ఎస్ కంపును భారీ స్థాయిలో ఫినాయిల్ వినియోగించి అడగాల్సి వస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. కోదండరెడ్డి అనుభవం కలిగిన నాయకుడని, అందుకే ధరణి కన్వీనర్‌గా నియమించామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలన్నీ ప్రజల ముందు ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి కన్వీనర్ కోదండరెడ్డి, మెట్టు సాయికుమార్, ప్రీతమ్ లు ఉన్నారు.

## దేశ రాజధానిలో రైతు సంఘాల బహిరంగ సభలు నెల రోజుల పాటు నిషేధం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): దేశ రాజధాని ఢిల్లీలో, మంగళవారం రైతు సంఘాలు ప్రతిపాదిస్తున్న ఆందోళనకు ప్రతిస్పందనగా ఢిల్లీ పోలీసులు బహిరంగ సభలు మరియు ట్రాక్టర్లు మరియు ట్రాలీలు నగరంలోకి ప్రవేశించకుండా నెల రోజుల పాటు నిషేధం విధించారు. ఢిల్లీ పోలీసులు జారీ చేసిన ఉత్తర్వులో, కమీషనర్ సంజయ్ అరోరా మాట్లాడుతూ, మార్చ్‌లో పాల్గొనేవారు తమ డిమాండ్‌ను నొక్కిచెప్పడానికి ప్రదర్శనలు నిర్వహించడానికి నగరంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించవచ్చని బాగా పునాది వేసిన భయం ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఢిల్లీలోని మొత్తం అధికార పరిధిలో రోడ్లు, మార్గాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. నగరంలో తినివేయు పదార్థాలు లేదా పేలుడు పదార్థాలను తీసుకెళ్లడం కూడా నిషేధించబడింది. పొరుగు రాష్ట్రాలైన హర్యానా మరియు ఉత్తరప్రదేశ్ నుండి ప్రవేశించే అన్ని వాహనాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కఠినమైన మరియు క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే, ప్రభుత్వం నిర్వహించే ఏ ఊరేగింపు లేదా సమావేశానికి మరియు అతని/ఆమె విధిని నిర్వర్తించే ఏ ప్రభుత్వోద్యోగికి ఈ ఆర్డర్ వర్తించదు. సంబంధిత అధికారం నుండి తగిన అనుమతి పొందిన తర్వాత నిర్వహించబడే వివాహాలు, అంత్యక్రియలు లేదా ఇతర పూర్తిగా మతపరమైన కార్యక్రమాలకు ప్రజలు హాజరు కావడానికి అనుమతించబడతారు. నగరంలో శాంతిభద్రతలను కాపాడేందుకు చట్ట అమలు సంస్థలకు తమ సహకారం మరియు మద్దతు కోసం నివాసితులు, సంఘం నాయకులు మరియు వాటాదారులందరినీ ఢిల్లీ పోలీసులు కోరారు.

## కృష్ణా జలాలపై కీలక చర్చకు కేసీఆర్ రాలేదేం..?

మొదటి పేజీ తరువాయి

చేకూర్చే కీలక చర్చ జరుగుతుంటే పత్తా లేకుండా పోయారని కేసీఆర్ ను ఉద్దేశించి అన్నారు. సభకు వచ్చి తెలంగాణ ఐక్యతను చాటాల్సిన ప్రతిపక్ష నేత ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. కృష్ణా నదీ జలాల్లో 68శాతం వాటాను తెలంగాణ ఇవ్వాలనే బిల్లు పెట్టామని, ఈ తీర్మానానికి మద్దతు పలికి మిగతా చర్చ చేయాలని అన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఈఎన్సీ మురళీధర్ రావు బీఆర్ఎస్ ఏజెంట్ అని, రాష్ట్రానికి తీరని నష్టం చేశారనే తట్టా బుట్టా సర్ది పంపించామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఎమ్మెల్యే హరీష్ రావు సభలో మాజీ ఈఎన్సీ మురళీధర్ మాట్లాడిన వీడియోను చూపించి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మురళీధర్ రావుతో అలా మాట్లాడించింది బీఆర్ఎస్ అని ఆరోపించారు.

## రాజకీయాల్లోకి రానున్న కబడ్డీ ప్లేయర్, అర్జున అవార్డు గ్రహీత దీపక్ హుడా

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): హర్యానా భారత కబడ్డీ జట్టు మాజీ కెప్టెన్, అర్జున అవార్డు గ్రహీత దీపక్ హుడా భారతీయ జనతా పార్టీలో చేరడం ద్వారా రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి, రామమందిరాన్ని నిర్మించి, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించినందున తాను బీజేపీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలో భారత కబడ్డీ స్టార్ చెప్పాడు. దేశంలో క్రీడా సౌకర్యాలను మెరుగుపరచడంతోపాటు ఖేలో ఇండియా, ఖేలో ఇండియా యూనివర్శిటీ గేమ్స్ వంటి కార్యక్రమాలను ప్రారంభించినందుకు ప్రధానిని దీపక్ హుడా ప్రశంసించారు. ఇది 2024 సాధారణ ఎన్నికలకు ముందు హర్యానాలో ప్రధాన రాజకీయ పరిణామంగా చూడవచ్చు మరియు ఈ ఏడాది చివర్లో హర్యానాలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఉరుముతున్న నిరుద్యోగం

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతాయి. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5 వ స్థానంలో వున్న ఆర్థిక వ్యవస్థను వచ్చే 24 ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో 3 వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పుకొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏ మేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగ సమస్య తీవ్రత దృష్ట్యా పాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10 వేల మందికి పైగా ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతి పెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు, క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ భీతావహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పని చేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4 వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్ళడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పని చేస్తూ తమ కుటుంబాలకు వేల కోట్ల రూపాయలు పంపి ఆదుకుంటున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాట పడుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని 2014లో అధికారంలోకి రావడానికి ముందు బిజెపి తమ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. అయితే వాస్తవంగా జరిగింది వేరు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేల కొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలు లేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లినవారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్ధాకలితో అలమటిస్తూ, అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్నవారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబర్ -2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917 మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024- 25లో మన దేశం 7.3% అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్ళదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసు గల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అది వారిలో నైరాశ్యానికి , అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్ పథకాన్ని ప్రకటించగా వేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీత భత్యాలు, పింఛను వీరికిరావు. బిజెపి ప్రభుత్వం ఎక్కువగా వాణిజ్య, పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నందున, అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ళ తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పని చేయాల్సి ఉంటుంది. 13 కోట్ల జనాభా గల పెద్ద రాష్ట్రంలో పరిమితమైన రైల్వే ఉద్యోగాలకోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారి తీసింది. ఆరేళ్ల క్రితం 35 వేల ఉద్యోగాల కోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారి తీసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి. దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6%. నగరాలు, పట్టణాలలో 15- 19 ఏళ్ల ఉద్యోగార్థులు రేటు అంతకు 3 రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి.

నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేక సమస్యలకు దారితీస్తున్నది. 2014లో యువత కోటి ఆశలతో కమలం పార్టీకి ఓటేయడంతో నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్రంలో కమలనాథులు అధికారంలోకి వచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం మోడీ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యం కావాలి. అయితే అరకొర చర్యలు తప్పితే మోడీ ప్రభుత్వం ఈ రంగంలో పెద్దగా పురోగతి సాధించలేదు. ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు, నగరాలలో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే, మహిళలే అధికం.

# యదేచ్చగా ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ మాజీ సిఎస్ సోమేశ కుమార్

**- సుమారు 149 ఎకరాల భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం**
**- సిఎస్ సోమేశ్ కుమార్ ను వెంటనే అరెస్టు చేయాలి**
**- ఆ భూములను జర్నలిస్టులకు పంపిణీ చేయాలి బక్క జడ్సన్**
**- ధరణిని ఆసరాగా చేసుకొని అక్రమ దందాకు పాల్పడిన సిఎస్ సోమేశ్ కుమార్**



హైదరాబాద్, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): కొత్తపల్లి గ్రామం, యాచారం మండలం, రంగారెడ్డి జిల్లాలో గల ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్ 249,260 లో ఉన్న భూమిని ధరణి లో ఉన్న లొసుగులను అడ్డం పెట్టుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు మాజీ సిఎస్ సోమేశ్ కుమార్, ప్రభుత్వ భూమి అని తెలిసినా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.ఆ భూములను ఎంక్వయిరీ చేసి సిఎస్ సోమేశ్ కుమార్ ని అరెస్ట్ చేయాలని బక్క జడ్సన్ డిమాండ్ చేశారు. ఆ భూములను వెంటనే జర్నలిస్టులకు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలి. బీఆర్ఎస్ సర్కార్ లోని అతిపెద్ద అవినీతి అనకొండ అధికారి.. బిహార్ దొంగల ముఠా గ్యాంగ్ లీడర్ సోమేశ్ కుమార్ మరో అక్రమ బాగోతం బయటపడింది. అధికారంలో ఉన్నన్ని రోజులు అడ్డగోలుగా సంపాదించిన సోమ్మును వెనకేసుకుంటున్నారు.. అందుకేనేమో ఇప్పుడు ఒక్కో రూపాయిని బయటకు తీసి కుటుంబ సభ్యుల పేరు మీద ఆస్తులు కొంటున్నారు. మన మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఐఎఎస్ చదవిని ఈయన కనీసం డీవోపీటీ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండానే అక్రమ ఆస్తులు కూడబెట్టేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కొత్తపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్స్ 249, 260లో ఇటీవల మాజీ ప్రభుత్వ కార్యదర్శి సోమేశ్ కుమార్ 25 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిని తన సతీమణి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించడం గమనార్హం. ఒక్క ఎకరా బహిరంగ మార్కెట్ విలువ రూ.3 కోట్లకు పైగా ఉన్న ఆ ప్రాంతంలో ఏకంగా 25 ఎకరాలు ఎలా కొన్నారంటూ అధికార వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. ధరణి పోర్టల్ వచ్చాక కొనుగోలు జరిగిందా లేక అంతకంటే ముందే చేశారా ఎలా కొన్నారు అనే దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టాదారు డాగ్యన్మద్ర (భర్త పేరు సోమేశ్ కుమార్) పేరిట ఖాతా నం. 5237 ద్వారా సర్వే నం. 249/ఆ1 లో 8 ఎకరాలు, 249/ఆ2 లో 10 ఎకరాలు, 260/అ/1/1 లో 7.19 ఎకరాల వంతున మొత్తం 25.19 ఎకరాలు ఉన్నట్లు తేలింది. ధరణి పోర్టల్ లో ఈ భూమికి సంబంధించిన ఖాతా నం. 5237 గా ఉంది. నిజానికి భూ రికార్డుల ప్రక్షాళనకు ముందు ఆ స్థాయిలో భూ ఖాతాదారులు లేరు. మరి ఈ ఖాతా నంబరు ఏ విధంగా కేటాయించారన్నది ఎవరికి అంతుచిక్కడం లేదు. ఈ భూమి సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేయలేదని తెలుస్తున్నది. సాదాబైనామా ద్వారా కొనుగోలు చేశారని అంటున్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ వెబ్ సైట్ లో ఎన్ కంబరెన్స్ సర్టిఫికేట్ ను పరిశీలిస్తే కొనుగోలు చేసిన ఆధారాలు కనిపించడం లేదు. వాస్తవానికి ఐఎఎస్ గా పనిచేసిన వారు ఎలాంటి భూములు కొనుగోలు చేసినా ముందస్తుగా కేంద్రంలోని డీవోపీటీల పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ, సోమేశ్ కుమార్ మాత్రం తన భార్య పేరు మీద ల్యాండ్ కొన్నప్పటికీ డీవోపీటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకపోవడం గమనార్హం. ఈయన గత ప్రభుత్వంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా విధులను నిర్వర్తించారు. అలాంటప్పుడు అన్ని శాఖలకు సంబంధించిన చట్టాలపై ప్రభుత్వ ఉత్తర్వులపై పూర్తి అవగాహన ఉంటుంది. అలాంటి వ్యక్తి డీఓపిటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా 25 ఎకరాల భూమిని కొనుగోలు చేశారంటే చట్టాన్ని ఏ విధంగా ఉల్లఘించారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పైన పేర్కొన్న 25 ఎకరాల భూమి కొనుగోలు వ్యవహారం ఒకటి మాత్రమే. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో అనేక స్థిర, చరాస్తులు కూడబెట్టునట్లు తెలుస్తుంది. ఈ అంశంపై సోమేశ్ కుమార్ స్పందిస్తూ తాను ప్రభుత్వ నిబంధనలను అనుసరించే 2018 సంవత్సరం ప్రారంభంలోనే 25 ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు సోమేశ్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు కేటాయించిన నివాస స్థలంలో నిర్మించుకున్న గృహాన్ని విక్రయించి, ఆరేండ్ల కిందనే ఈ వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఈ భూమి కొనుగోలు కు సంబంధించి ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నానని స్పష్టం చేశారు.

# సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించడం పట్ల గిరిజన నాయకులు హర్షం

**- సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**
**- ప్రభుత్వానికి ధన్యవాదాలు**
**- గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్**



పాలకవీడు, జనవరి 12(తీన్మార్ న్యూస్): బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని (ఫిబ్రవరి 15) ప్రభుత్వం అధికారికంగా సెలవు దినంగా ప్రకటించడం పట్ల గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కెళవత్ మధు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం జాన్ పహాడ్ దర్గా గ్రామ పంచాయతీ కల్మట్ తండాలో స్థానిక గిరిజన నాయకులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల మరియు పౌరసరపర శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, చిత్రపటాలను పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా మధు నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి పూజించే సేవాలాల్ మహారాజ్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం



గిరిజన ఓట్లను వాడుకోవడం తప్ప గిరిజనుల కోసం ఏ ఒక పని చేయలేదన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతోనే సెలవు దినంగా ప్రకటించారన్నారు. అదేవిధంగా బంజారాహిల్స్ లో వచ్చే జయంతి నాటికి సేవలాల్ మహారాజ్ విగ్రహ స్థాపన జరుగుతుందని దేశంలో 10 కోట్ల జనాభా కలిగిన లంబాడీలు మాట్లాడే భాషను ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని అదేవిధంగా త్వరలో తండా గూడెం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని సేవాలాల్ మహారాజ్ రూపాన్ని నాణెంపై ముద్రించడానికి సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల కృషి చేస్తుందని ప్రభుత్వ తరపున చెప్పడం గిరిజన లంబాడి జాతి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు నాయక్, మోతిలాల్ నాయక్, దేవిలాల్ నాయక్, వీరన్న నాయక్, దిప్ల నాయక్, పాచ్య నాయక్, సాంబయ్య, రాగ్య నాయక్, సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోకు సన్మానం



రాజాపేట, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): రాజపేట ఎంపీడీవో గా చక్కటి విధులు నిర్వర్తించిన నల్లగొండకు బదిలీపై వెళ్తున్న జ్ఞాన ప్రకాశరావు ను సోమవారం పలువురు సత్కరించి వీడ్కోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీవో దినకర్, రాజపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# మ్యాక్స్ కేర్ హాస్పిటల్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



పాలకవీడు, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): మ్యాక్స్ కేర్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో లో పాలకవీడు గ్రామ పంచాయితీలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది డాక్టర్ యం.మౌనిక జనరల్ & లప్రోస్కాపిక్ సర్జన్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. సామాన్యులకి పేద మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం అని కొనియాడారు స్త్రీలకు ప్రత్యేకం గా అన్ని రకాల ఆపరేషన్లు అతి తక్కువ ఖర్చుతో చేస్తామనీ అన్నారు. పాలకవీడు సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంప్ లో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ గంగ రాజు, మార్కెటింగ్ మేనేజర్ ఉపేందర్, సిబ్బంది అశోక్, మౌనిక, శేఖర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ తోనే గిరిజన తండాలు అభివృద్ధి


**- ఎంపిపి భూక్యా గోపాల్**
**- రూ25 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**



పాలకవీడు, జనవరి 12(తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలం, మీగడం పహాడ్ తండ గ్రామంలో రూ.25 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా గోపాల్ మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి తోనే గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తండా అభివృద్ధికి ఎన్ఆర్ ఈజీఎస్ నుండి రూ 25 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామప్రజల పక్షాన మంత్రి ఉత్తమ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి ప్రత్యేకాధికారి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసిలు బెల్లంకొండ నరసింహ రావు, సైదా, లక్ష్మ, నాయకులు భూక్యా చంద్రు, రూపావత్ బాగా, దశ్రు, సైదా, రామారావు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం అనుమతిస్తే 29.రూ కిలో బియ్యం రేషన్ షాపు నుంచి సరఫరా చేస్తాం

**- వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు బచ్చురాము**



పెబ్బేరు, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం 29 రూపాయలకు కిలో బియ్యం సోనా మైసూర్ సూపర్ ఫైన్ రైస్ బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. దానిలో భాగంగా వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ప్రజా పంపిణీ ద్వారా నిత్యము ప్రజలకు సేవ చేస్తున్న రేషన్ షాపుల ద్వారా ఇవ్వవలసిందిగా కోరారు. ప్రభుత్వం మారిన కష్టపడి పనిచేసే వారూ రేషన్ డీలర్ ప్రజలకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతుంది గతంలో మనకు కరోణ సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు పస్తులు ఉండకూడదని రేషన్ బియ్యం సరఫరా చేశారు. మరి అదేవిధంగా గతంలో ఉల్లి గడ్డలు టమాటలు రేషన్ షాపుల ద్వారా అమ్మ హస్తం కింద 9 రకాల వస్తువులు ఇవ్వడం జరిగింది కాబట్టి కచ్చితంగా ప్రజలకు రేషన్ షాప్ ద్వారా ఇవ్వడం కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శేషని రాఘవేంద్ర, వనపర్తి డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు క్రీడల్లోనూ రాణించాలి :కలెక్టర్

ఆసిఫాబాద్ :బాలికలు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కలెక్టర్ బోరడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, అధికారిసావిత్రితో కలిసి హాజరయ్యారు. ఆడపిల్లలను కాపాడు కోవా లని, ఆడపిల్లలు వద్దను కుంటే రేపటి సమాజం అమ్మలేని అనాథ అవుతుందన్నారు. కస్తూర్బా బాలికల విద్యాలయం, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తుందని,బాలికలకు రక్షణ, స్వేచ్ఛ కల్పించడం కోసం ప్రభుత్వం అనేక రక్షణ చర్యలు చేపడుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# దశ దిన కర్మకు కటకం జోగయ్య ఫౌండేషన్ చేయూత

### - కాంగ్రెస్ పార్టీ నాయకుడు కెజే ఫౌండేషన్ చైర్మన్ కటకం వేణు

గరిడేపల్లి, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామానికి చెందిన మిడిసినమెట్ల కృష్ణయ్య గత వారం రోజుల క్రితం మరణించారు నిరుపేద కుటుంబానికి (కటకం జోగయ్య) ఫౌండేషన్ చేయూత వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు వేణు అన్న చేతుల మీదుగా రూ.5000/- ఆర్థిక సాయం అందజేశారు. ఆవుల నాగయ్య 50 కేజీల బియ్యం అందజేశారు నక్క మట్టయ్య నూనె డబ్బా కానుగు పెద్ద సైదులు నూనె డబ్బా వీరితోపాటు వచ్చిన వాళ్లు కూడా వారికి సాయం చేసినారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం



వేణు, నక్క మట్టయ్య, ఏడిపాల సత్యనారాయణ రెడ్డి, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, పోలంపల్లి సైదులు, అల్లుబెల్లి దేవి రెడ్డి, చాముకురి సుధాకర్, చాముకురి అబ్బులు, మంగ ప్రభాకర్, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము ప్రజలది... ఆదాయం ప్రైవేటు వ్యక్తులది

### - వ్యాపారంగా మారిన చిన్న మేడారం జాతర
### - నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న దేవదాయ శాఖ అధికారులు

రాజాపేట, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్):హొరాజాపేట మండలంలోని కుర్రారం చిన్న మేడారంలో ఈనెల 21 నుంచి ప్రారంభమయ్యే సమ్మక్క సారలమ్మ జాతరలో సామాన్య భక్తులకు నిర్వాహకులు కుచ్చుటోపి పెడుతున్నారు. 30 ఏళ్ల నుంచి రెండేళ్లకు ఒకసారి జాతర నిర్వహిస్తుండడంతో లక్షల మంది దర్శనానికి వస్తారు. ప్రజల సొమ్ము ప్రైవేటు వ్యక్తులకు ఆదాయంగా మారింది. గుట్టు చప్పుడు కాకుండా టెండర్లు పిలిచి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుని, తల్లుల దర్శనానికి వచ్చే భక్తుల జేబులు గుల్ల చేస్తున్నారు. గతంలో టెండర్ల నిర్వాహకులతో భక్తుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

### టెండర్లు ఇలా..!

జాతర కు టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు దర్శనానికి వచ్చే భక్తులకు రూ 20నుంచి 50 రూపాయలు నిర్ణయించారు. కొబ్బరి చిప్పల నిర్వహణకు రూ. 65000వేలు, లడ్డు పులిహోర అమ్మకం కోసం రూ. 62000 వేలు, మటన్ మరియు చికెన్ షాప్ నిర్వాహకులకు రూ. 90000 వేలు, పేలాలు అమ్ముకోవడానికి రూ 32000 వేలు ఇక మద్యం, బెల్లం టెండర్లలు లోలోపలే జరిగాయి.

### ఏరులై పారనున్న మద్యం... అంతా సిండికేట్

జాతర అంటేనే మద్యానికి పెద్దపీట. ఎంఆర్పి రేటుపైఎంతైనా అమ్ముకోవచ్చని నిర్వాహకులు గుత్తేదారులకు తెలిపారు. ఇలా అనేక



అక్రమాల ద్వారా నిర్వాహకులు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ టెండర్ల మాయాజాలంపై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిర్వాహకులు అధికారులు కుమ్మక్కైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో జరిగే చల్లూరు, లక్ష్మక్కపల్లి జాతరలో నిర్వాహకులు ఉచితంగా అన్ని ఏర్పాట్లు చేస్తుండగా, ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించే చిన్న మేడారం జాతరలో నిర్వాహకులు భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సామాన్య భక్తులు ఉచిత దర్శనం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

### గ్రామపంచాయతీలకు లేని ఆదాయం

బూరుగుపల్లి, కుర్రారం గ్రామాల మధ్యన చిన్న మేడారం జాతర 30 ఏళ్ల నుంచి కొనసాగుతున్నది. 2 గ్రామ పంచాయతీల బ్లీచింగ్ పౌడర్, లైట్లు, సిబ్బందిని ప్రజలను జాతర సమయంలో సేవల కోసం వినియోగించుకుంటు న్నారు. హుండీ ఆదాయం, టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం మాత్రం రెండు గ్రామ పంచాయతీలకు చిల్లి గవ్వ ఇవ్వకుండా నిర్వాహకులు పంచుకుంటున్నారు.

# మారని గీతా కార్మికుల బతుకులు...



### - తాడి చెట్టు నుండి కింద పడి పనస మల్లేష్ గౌడ్
### - దిక్కు తోచని స్థితిలో కుటుంబ
### - గాలికొదిలేసిన సేఫ్టీ మోకుల కథ
### - మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే అదుకోవాలి
### - సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ డిమాండ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11(తీన్మార్ న్యూస్): గీతా కార్మికుల బతుకులు మారకుండా, దిక్కు తోచని స్థితిలో పడి ఓ గౌడ కుటుంబం ఇబ్బంది పెడుతున్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏనుగులదోరి గ్రామానికి చెందిన పనస మల్లేష్ గౌడ్ (36) తండ్రి మీనయ్య అనే గీత కార్మికుడు రోజూ వారీగా కుల వృత్తిలో భాగంగా ఈ నెల 3వ తేదీన, శనివారం రోజు మధ్యాహ్నం తాడి చెట్టు ఎక్కే క్రమంలో కాలు జారీ కింద పడటంతో రెండు కాళ్ళు విరిగి, శరీరంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని నిమ్స్ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందజేశారు.

ఈ విషయం తెలుసుకున్న సర్వాయి పాపన్న సేనా జాతీయ యువజన అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆదివారం మల్లేష్ ను పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుల



వృత్తి పై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబం పెద్ద దిక్కుకు ఇలా కావడంతో కుటుంబం దిక్కు తోచని స్థితిలో పడింది. మల్లేష్ కి ఇద్దరు కూతుర్లు, లక్ష్మి ప్రసన్న, లక్ష్మి ప్రత్యూష, కొడుకు వెంకట్ నారాయణ పిల్లలు ఉన్నారు. మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటి ప్రభుత్వ, ప్రస్తుత ప్రభుత్వం గౌడుల సేఫ్టీ మోకుల కథ గాలికి వదిలేసి గౌడన్నల కుటుంబాల



జీవితాలతో చెలగాటం ఆడుతు న్నారని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకుని గౌడుల కుటుంబాలను ఆదుకోవాలని లేకుంటే తర్వాత జరిగే పరిణామాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల సత్తయ్య గౌడ్, బత్తుల గణేష్ గౌడ్, శిగ విష్ణు, సముద్రాల విష్ణు, పన్నల కృష్ణ, గుమ్మి గోపాల్, రమేష్, ముత్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా వరికుప్పల సుధాకర్

### - నియామక పత్రాని అందజేసిన జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా యాచారం మండలం, మల్కిజ్ గూడ గ్రామానికీ చెందిన వరికుప్పల సుధాకర్ నియమితులయ్యారు. ఆయన గతంలో యాచారం మండల ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న వరికుప్పల సుధాకర్ ని అధికార ప్రతినిధిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ్మా రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు నియోజక వర్గ శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహ్మా రెడ్డి, అదేవిధంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర,





జిల్లా, నియోజకవర్గ, యాచారం మండల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో యాచారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ, మండల వైస్ ఎంపీపీ కె శ్రీవాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గౌరారం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకురాలు అమృత సాగర్, ఎంపీటీసీ లు లక్ష్మీపతి గౌడ్, జ్యోతి అరవింద్ నాయక్, మాజీ సర్పంచ్ లు పాండురంగ రెడ్డి, కవిత శేఖర్ గౌడ్, దూస రమేష్, గంగాబాయి లచ్చిరాంనాయక్, నాయకుడు నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్, నక్క మహేందర్, ఎస్సి సెల్ మండల ప్రెసిడెంట్ చినోళ్ళ మల్లేష్, బిసిసెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేష్, నడ్డి విజయకుమార్, అఖిల్ ఖాన్, రామ లింగం, రాజిరెడ్డి గిరి, గాలయ్య, బేత జంగయ్య, మధు, శివలింగాచారి, మధు, గునగల్ మహేష్, ప్రశాంత్(చంటి) తదతర నియోజకవర్గ, మండల నాయకులు తధితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ కైవసం

### - నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్
### - వైస్ చైర్మన్ అలక సరిత

నేరేడుచర్ల, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ఏకగ్రీవ ఎన్నిక వైస్ చైర్మన్ అలక సరిత ఎన్నిక నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యంలో హుజూర్నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షాన సమావేశం నిర్వహించి మొదటి గా చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఓటు హక్కు కలిగిన 16 మంది సభ్యులు 9 మంది సభ్యులు అవసరం చైర్మన్ ఎన్నికకు 13 మంది సభ్యులు హాజరయ్యారు చైర్మన్గా బచ్చలకూరి ప్రకాష్ 11వ వార్డు కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్





రెడ్డి 12వ వార్డు సభ్యుడు ప్రతిపాదించగా నాలుగో వార్డ్ కౌన్సిలర్ షేక్ భాష బలపరిచారు. చైర్మన్ కి ఒక్కరే నామినేషన్ వేసినందున ఏకగ్రీవంగా బచ్చలకూరి ప్రకాశ ఎన్నుకున్నారు.

వైస్ చైర్మన్ అలక సరిత ఐదవ వార్డు కౌన్సిలర్, కుంకు సులోచన 15వ వార్డు కౌన్సిలర్ ప్రతిపాదించగా బానోతు లలిత తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బలపరిచారు. ఒక్కరే నామినేషన్ వేసినందున అలక సరిత వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చైర్మన్ వైస్ చైర్మన్ రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ శశాంక

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (149) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ శశాంక తోపాటు అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు పంపించడం జరుగుతోందని, అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటదివెంట పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఒకవేళ వినతులు పరిష్కారం కానట్లయితే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ప్రజావాణి రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. రిజిస్టర్ లో నమోదు



చేయడం ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిలో ఎన్ని పరిష్కరించడం జరిగిందని, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలుస్తుందని తెలిపారు. ప్రజావాణికి వచ్చేటప్పుడు రిజిస్టర్ తీసుకొని రావాలని తెలిపారు. ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఉదయం 10.30 గంటలకు జిల్లా అధికారులు, మండల ఆధికారులు,మున్సిపల్ అధికారులందరు రావాలని సూచించారు. రైతులు భూ సర్వేల గురించి దరఖాస్తు చేసేటప్పుడు కలెక్టర్ కు లేదా అదనపు కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి బలవన్మరణం

జవహర్ నగర్, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): మద్యం మత్తులో వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం బాలాజీనగర్లోని శివాజీనగర్ లో నడిమింటి ఉపేందర్, భార్య వినోద, ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసముంటున్నాడు. భార్యభర్తలిద్దరూ ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించేవారు. భర్త వినోద్ కు మద్యం సేవించే అలవాటు ఉండటంతో తరచూ తాగొచ్చి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించేవాడు. ఇటీవల బైక్పై నుంచి పడటంతో భూజాకి గాయం కావటంతో ఇంటి వద్దనే ఉండేవాడు. ఈ నెల 12న ఉదయమే మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. వినోద్ (40) ఆసుపత్రితో రోజువారి జనరల్ చెకప్ కోసం ఇంట్లోని ఈఎస్ఐ కార్డు కోసం వెతకగా దొరకలేదు. భార్య బట్టలు ఉతుకుతుండగా భర్త వినోద్ ఇంట్లోకి వెళ్ళి బెడ్రూంలో చున్నితో సీలింగాఫ్యాన్కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో భార్య ఇంట్లో వెళ్లేందుకు ప్రయత్నించగా ఇంట్లో గడియపెట్టి ఉంది. వెంటనే స్థానికుల సాయంతో తలుపులు పగులకొట్టి చూడగా చున్నితో ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే స్థానికంగా ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీసే స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మాదిగ హక్కుల దండోరా వరంగల్ జిల్లా

## అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్ ఎన్నిక



**– కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో సమావేశం**

**– నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ**



గనిపాక ప్రదీప్ మాదిగ

హన్మకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర స్థాయి సమావేశం హన్మకొండ లోని కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గనిపాక ప్రదీప్ మాదిగ ను నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేసి, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ జాతి హక్కులకై మరియు మాదిగ జాతి అభివృద్ధి కోసం నిస్వార్థం గా పోరాడుతానని అన్నారు.

# భువనగిరి హాస్టల్ ని సందర్శించిన మేడి ప్రియదర్శిని

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): ఇటీవల భువనగిరి సాంఘిక సంక్షేమ హాస్టల్ లో భవ్య, వైష్ణవి అనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ హాస్టల్ ని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని సందర్శించింది. ఆ పిల్లలిద్దరూ ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది ?, అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయి అనే విషయాలను ఆరా తీసింది. అనంతరం భవ్య, వైష్ణవి తల్లితండ్రులను కలిసి వాళ్లకు ధైర్యం చెప్పింది. ఆ తర్వాత ఆమె మీడియా తో మాట్లాడుతూ 'భవ్య , వైష్ణవి లు చనిపోవడం చాలా బాధాకరం. ఆ పిల్లలిద్దరి తల్లితండ్రుల బాధను చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయి. ఇదివరకే హాస్టల్ లో గుర్తు తెలియని వ్యక్తులు ఆ ఇద్దరు అమ్మాయిలపై దాడి చేసారని తెలిసింది. వాళ్ళు ఎవరో పోలీసులు విచారించి పట్టుకోవాలి. అంతే కాకుండా హాస్టల్ లో సెక్యూరిటీ ని బాగా పెంచాలి. గవర్నమెంట్



హాస్టల్ లో చదివే విద్యార్థులు ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల భయపడుతున్నారు. వారిలో ఆ భయాన్ని పోగొట్టి భరోసా నింపే బాధ్యత ప్రభుత్వానిదే. ఇప్పటికైనా ప్రభుత్వం శాశ్వత హాస్టల్ భవనాలను నిర్మించాలి' అంటూ ఈ సందర్భంగా ఆమె మాట్లాడింది.

# స్టేట్ టైక్వాండలో సత్తా చాటిన రణవీర్

## టైక్వాండో అకాడమీ విద్యార్థులు




జవహర్ నగర్, ఫిబ్రవరి 12(తీన్మార్ న్యూస్): రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో జవహర్ నగర్ చెందిన రన్వీర్ టైక్వాండో అకాడమీ విద్యార్థులు తమ సత్తా చాటారు. ఖైరతాబాద్ లో జరిగిన 5వ ఓపెన్ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ పార్కింగ్ నాకౌట్ పోటీలలో టైక్వాండో మాస్టర్ రమేష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ప్రదర్శించి అనేక పథకాలు సాధించారు. రన్వీర్ టైక్వాండో అకాడమీ నుండి 12 మంది బంగారు మెడల్స్ ను సాధించారు. అదేవిధంగా మరో ఇద్దరు వెండిపథకాన్ని సాధించారు. అనంతరం టోర్నమెంట్ ముఖ్య అతిథులు జయంత్ రెడ్డి, టైక్వాండో గ్రాండ్ మాస్టర్ గౌరవ అతిధి రాజేంద్రప్రసాద్, మస్తాన్, చీఫ్ ఆర్గనైజర్ రఘురాం రెడ్డి, అనీష్ సేయాని, ఇన్ఫోనియా టైక్వాండో అకాడమీ కోశాధికారి, మెయిన్ మాస్టర్ గెలిచిన విద్యార్థులకు మోడల్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రణవీర్ టైక్వాండో అకాడమీ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ తన విద్యార్థులు 14 మంది పాల్గొనడం 14 మందికి మెడల్స్ రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ పథకాలు ఆ విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడాలని ఆయన అన్నారు.

## కొత్త రూపాల్లో మత్తుకు బానిసలను చేస్తున్న వ్యాపారులు

# అరెస్టులు చేస్తున్నా దందాకు పడని అడ్డుకట్ట

కరీంనగర్ : ఏళ్ల తరబడిగా గంజాయిని నిర్మూలిస్తామని అటు పోలీసులు ఇటు ఆబ్కారీ అధికారులు ప్రకటిస్తున్నా.. క్షేత్ర స్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. అక్కడక్కడా విశ్వసనీయ సమాచారం ఆధారంగా విక్రేతల్ని పట్టుకుంటున్నారు తప్పితే ఈ దందా వెనకున్న బడా వ్యాపారులపై దృష్టి పెట్టడం లేదు. ఉమ్మడి జిల్లాకు ఇవి ఏ ప్రాంతం నుంచి సరఫరా అవుతున్నాయి.? రవాణాకు సహకరిస్తున్నవారెవరు గుర్తిస్తే దందాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసే అవకాశముంటుంది.

కానీ ఆ వైపుగా అధికారులు దృష్టి సారించక దొరికిన వారిని రిమాండ్ చేసి వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అసలు మూలాలకు అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు పెరిగేతేనే అమాయక యువత, ప్రజలు ఈ మత్తు బారిన పడకుండా ఉండే అవకాశముంది. హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో ఉమ్మడి జిల్లాకు గంజాయి సరఫరా అవుతోంది. పెద్దమొత్తంలో కొనుగోలు చేసి తీసుకొచ్చే వారిని గుర్తించకుండా..

చిన్న వ్యాపారులే లక్ష్యంగా తనిఖీలు జరుగుతుండటంతో దందాకు శాశ్వతంగా అడ్డుకట్ట పడటంలేదు. ఈ నెల 24న పెద్దపల్లి బండారికుంట ప్రాంతంలో గంజాయి చాక్లెట్లు యువతకు విక్రయిస్తున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పట్టణంలో ఓ వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తున్న ఈ వ్యక్తి సులువుగా డబ్బు సంపాదించాలని ఇలాంటి చాక్లెట్లను ఇతరులకు




విక్రయిస్తున్నాడు. ఇటీవల సిరిసిల్ల జిల్లాలో రహస్యంగా వీటిని విక్రయిస్తున్న సందర్భాలు ఊపందుకుంటున్నాయి. కొన్ని నెలల కిందట కరీంనగర్‌లోని ఓ హోటల్‌లో రహస్యంగా గంజాయి పొడిని నింపిన సిగరెట్లను వినియోగిస్తున్న తీరు సంచలనాన్ని రేకెత్తించింది.

ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడి వచ్చిన వ్యక్తులిలా వీటిని నగరంలో విక్రయిస్తున్నారనే విషయాన్ని పోలీసులు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జగిత్యాల ధర్మపురి ప్రాంతంలో గతంలో ఈ తరహా చర్యల్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ మత్తు బారిన పడకుండా ఉండే అవకాశముంది. హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్దమొత్తంలో ఉమ్మడి జిల్లాకు గంజాయి సరఫరా అవుతోంది.

# కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి తరలి రండి

**– యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం**

భువనగిరి జిల్లా ప్రతినిధి, 12(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర కురుమల ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి కురుమలు అధిక సంఖ్యలో తరలి రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గవ్వల నర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి డోకె బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య పిలుపునిచ్చారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి 18 న మధ్యాహ్నం రెండు గంటలకు కోకాపేట సెజ్ లో కురుమల ఆత్మగౌరవ భవనం (దొడ్డి కొమురయ్య భవన్) ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్య, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం లు హాజరవుతారని వారన్నారు. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో, ఐదు కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాన్ని కురుమ కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కురుమలు, షెఫర్డ్స్, కురుమ కుల పెద్దలు అధిక సంఖ్యలో హాజరై, ప్రారంభోత్సవ కార్యక్రమం ను విజయవంతం చేయాలని వారు కోరారు.




# పులులకు కేరాఫ్‌గా ఆదిలాబాద్ అడవులు..

## కేసీఆర్ సర్కారు హయాంలో పెరిగిన ఫారెస్ట్ విస్తీర్ణం

ఆదిలాబాద్, : ఉమ్మడి రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలోని అడవులను స్మగ్లర్లు యథేచ్ఛగా నరికివేసేవారు. దీంతో అటవీ విస్తీర్ణం బాగా తగ్గింది. దట్టమైన అడవులు అంతరించిపోవడంతో జంతువులకు ఆవాసం లేకుండా పోయింది. వేటగాళ్లు కూడా జంతువులను వేటాడటానికి అనుకూలంగా మారింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం అడవుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. అడవులను ధ్వంసం చేస్తున్న వారిపై పీడీ యాక్టులు నమోదు చేయడంతోపాటు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సాయుధ పోలీసులను నియమించింది. అడవులను కాపాడడంలో విఫలమైన అటవీశాఖ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకున్నారు. సరిహద్దులను గుర్తించి స్మగ్లర్లు, వేటగాళ్లు రాకుండా ట్రెంచ్‌లు ఏర్పా టు చేశారు. అటవీ శాఖలో ఖాళీగా పోస్టులను భర్తీ చేసింది. హరితహారం అడవుల అభివృద్ధికి దోహదపడింది. పలుచగా ఉన్న అటవీ ప్రాంతాల్లో బల్క్ ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. నరికివేతకు గురైన చెట్ల మొదళ్ల సహజంగా పెరిగేలా ఏఎన్ఆర్ విధానాన్ని చేపట్టారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అడవులు పూర్వవైభవాన్ని సంతరించుకున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో అడవుల నరికివేత కారణంగా జంతువులు వేటగాళ్ల బారిన పడడం, ఆవాసాలు కరువవడంతో పక్కనే ఉన్న మహారాష్ట్ర అడవుల్లోకి వెళ్లాయి. తెలంగాణ వచ్చిన తర్వాత అడవుల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యల కారణంగా ఉమ్మడి జిల్లాలో పులుల సంఖ్య పెరిగింది. జిల్లాలో అడవులు మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ అభయారణ్యం జిల్లా అడవులకు అనుకుని ఉంటాయి. ఒక పులి నివాసం ఉండటానికి 25 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవసరమవుతున్నది. జిల్లాలోని అడవులు పులుల ఆవాసానికి యోగ్యంగా ఉండడంతోపాటు వాటికి ఆహారం లభిస్తుండడంతో తిప్పేశ్వర్ అడవుల నుంచి ఇక్కడికి వస్తున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా 14 పులులు ఉ



న్నట్లు గతంలో అటవీశాఖ అధికారులు గుర్తించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 8, ఆదిలాబాద్‌లో 4, మంచిర్యాలలో 2 పులులు నివాసం ఉంటున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే పులుల సంఖ్య పెరుగగా వాటి సంతానోత్పత్తికి కేసీఆర్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పులులు ప్రధానంగా దుప్పులు, జింకలను ఆహారంగా తీసుకుంటాయి. జిల్లాలో సంచరిస్తున్న పులులు ఆహారం కోసం పశువులు, మనుషులపై దాడులకు పాల్పడిన ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి కేసీఆర్ ప్రభుత్వం కవ్వాల్ అభయారణ్యంలో ఆహారం లభించేలా ప్రణాళికలు తయారు చేసింది. టైగర్ జోన్‌లో 50 హెక్టార్లలో జింకల పెంపకం కేంద్రాన్ని ప్రారంభించింది. జింకలకు ఆహారంగా గడ్డిని పెంచడంతోపాటు తాగునీరు లభించేలా సాసర్‌పిట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా జింకల సంఖ్య పెరుగుతున్నది. పులులతోపాటు తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి వచ్చినని వీటిని ఆహారంగా తీసుకుంటాయి. ఆడ, మగ పులులు ఇక్కడే ఉంటూ సంతానోత్పత్తి చేస్తున్నాయి. ఫలితంగా జిల్లాలో పులుల సంఖ్య బాగా పెరుగుతున్నది.

# సమస్యల పరిష్కారానికి కృషి ఎమ్మెల్యే



కోరుట్ల,: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డా క్టర్ సంజయ్ కల్వకుంట్ల తెలిపారు. కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ అత్యవసర సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. పార్టీలకతీతంగా అన్ని వార్డుల్లోని సమస్యలను పరిష్కరించుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మున్సిపల్ అధ్యక్షురాలు అన్నం లావణ్య కోరారు. అంతకుముందు అధికారులు పలు అభివృద్ధి పనుల ఆమోదం, బిల్లుల చెల్లింపు కోసం 3 ఎజెండా అంశాలు సభలో ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు పవన్, కమిషనర్ రాజేశ్వర్, డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీవో ప్రవీణ్, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, జేఏవో శివ పాల్గొన్నారు. రాజకీయాలకతీతంగా పట్టణాభివృద్ధికి కృషి చేద్దామని కోరుట్ల శాసనసభ్యుడు డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. అన్ని వార్డుల్లో డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండాకు కౌన్సిలర్లు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఏఖీన్‌పూర్ శివారు నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణంతో విలువైన భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులను ఆదుకోవాలని కౌన్సిలర్ గుండోజి శ్రీనివాస్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కోరుట్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది. సమావేశంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్లంపల్లి ఎత్తిపోతలకు చిక్కులు



ధర్మారం : ఎల్లంపల్లి ఎత్తిపోతల ద్వారా పంట పొలాలకు సమృద్ధిగా నీరందుతుందన్న ఆశతో ఉమ్మడి జిల్లా రైతులు ఎదురు చూస్తున్నారు. చొప్పదండి, వేములవాడ నియోజకవర్గాల్లోని సుమారు 1.65 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్నది ఈ పథక లక్ష్యం. ప్రతీ సంవత్సరం జనవరిలో మొదలయ్యే ఎత్తిపోతలు.. పలు సమస్యలతో ఈ ఏడాది ఇంకా మొదలు కాలేదు. గత సంవత్సరం నందిమేడారం పంపుహౌస్ వద్ద దెబ్బతిన్న గేట్‌వాల్వ్ మరమ్మతు ఇంకా పూర్తవలేదు. ప్రభుత్వం అనుమతించినా.. జలాశయంలో అరకొర నీటినిల్వ నేపథ్యంలో నెలరోజులకు మించి ఎత్తిపోతలు చేపట్టడం కష్టమేనని అధికారులు అంటున్నారు. 2016లో మొదలైన ఎల్లంపల్లి జలాశయం ఎత్తిపోతల్లో నందిమేడారం రిజర్వాయరుకు.. అక్కడి నుంచి గంగాధర మండలం నారాయణపూర్ జలాశయానికి నీటిని చేరవేస్తున్నారు. అక్కడి నుంచి కాలువలు, ఎత్తిపోతల ద్వారా గంగాధర, కొడిమ్యాల, మల్యాల, బోయినిపల్లి మండలాలకు సాగునీటిని అందిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఫజల్‌నగర్, ఎల్‌టీ.పోతారం, నర్సింగాపూర్, జోగాపూర్, సూరంపేట జలాశయాల్లో నీటి ఎత్తిపోస్తున్నారు. 2021లో కురిసిన భారీ వర్షాలకు ధర్మారం మండలం కటికెనపల్లి వద్ద పైపులైను దెబ్బతినడంతో సకాలంలో సాగు నీరందడంలేదు. మరమ్మతులు చేసి మార్చిలో ఎత్తిపోతలు చేపట్టేసరికి పావలావంతు పంటలు ఎండిపోయాయి. గతేడాది భారీ వర్షాలకు నారాయణపూర్, గంగాధర చెరువులు దెబ్బతినగా మరమ్మతులు చేపట్టి ఫిబ్రవరి 28న ఎత్తిపోతలు ప్రారంభించారు. కాసేపటికే నందిమేడారం పంపుహౌస్ సమీపంలో బట్టర్‌ఫ్లై గేట్‌వాల్వ్ దెబ్బతిని వరదంతా పంపుహౌస్‌కు రావడంతో బురద చేరి మోటార్లు దెబ్బతిన్నాయి. మరమ్మతుచేసి మార్చి 9న ఒక మోటారు, 14న రెండో మోటారు ద్వారా ఎత్తిపోతలు మొదలుపెట్టారు. ఎత్తిపోతల బాధ్యతలు చూస్తున్న మూడు ప్రైవేటు కంపెనీలకు 2016 నుంచి ఇప్పటివరకు నిర్వహణ, మరమ్మతుల బిల్లులు నయాపైసా రాలేదు.

# నాలుగేళ్లలో 2300 కిమీ - అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్..



భారతదేశంలో రోడ్డు, రవాణా వ్యవస్థ రోజు రోజుకి విస్తరిస్తోంది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ జాతీయ రహదా రుల అభివృద్ధికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి దేశంలోని రాష్ట్రాలు కూడా సహకరిస్తు న్నాయి. ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద రోడ్ నెట్వర్క్ కలిగిన దేశాల జాబితాలో భారత్.. చైనాను అధిగమించిందని 'ది వరల్డ్ ర్యాంకింగ్' నివేదిక ద్వారా తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారుల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2019 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 2300 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది. 2014 నుంచి 2018 వరకు జరిగిన జాతీయ రహదారుల నిర్మాణంతో (1713 కిమీ) పోలిస్తే 2019–23 వరకు జరిగిన రోడ్ల నిర్మాణం 587 కిమీ ఎక్కువగా ఉంది. కేంద్ర జాతీయ రహదారులు, రవాణా శాఖ నిధులతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే రహదారుల్లోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన సమర్థతను నిరూపించుకుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధికి వరుసగా గతేడాది కూడా కేంద్రం నుంచి రికార్డు స్థాయిలో నిధులను సాధించింది. 2022–23 వార్షిక ప్రణాళికలో రాష్ట్రానికి రూ.12,130 కోట్లు రాబట్టింది. కేంద్ర ప్రభుత్వం ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో వార్షిక ప్రణాళిక కింద ఆమోదిం చిన నిధులతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రహదారుల ప్రాజెక్టులను పరిశీలిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ పనితీరు పట్ల సంతృప్తి చెందితేనే ఆ మేరకు ఆర్థిక సంవత్సరం ఆఖరులో నిధులు మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వ పనితీరుతో పూర్తి సంతృప్తి చెందినందున రికార్డు స్థాయిలో వార్షిక ప్రణాళిక నిధులను కేంద్రం మంజూరు చేసింది. ఉత్తరప్రదేశ్ తర్వాత అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌కే నిధులు మంజూరు చేయడం విశేషం. 2014–18తో పోలిస్తే.. జాతీయ రహదారుల నిర్మాణం చాలా వేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా – మండల కేంద్రాలను అనుసంధానించే రహ దారులను వేగంగా అభివృద్ధి చేసే దిశగా సీఎం జగన్ గవర్నమెంట్ చర్యలు తీసుకుంటోంది.

## దారికి అడ్డంగా వాలంటీరు ఇంటి నిర్మాణం



కణేకల్లు: మండలంలోని తుంబిగనూరు గ్రామ ఎస్సీ కాలనీ మహిళా వాలంటీరు అక్కమ్మ దారికి అడ్డంగా చేపట్టిన ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. గతంలోనే వాలంటీరు యత్నంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఖాతరు చేయకుండా నిర్మాణానికి యత్నిస్తున్నట్లు తెలిపారు. నకిలీ పట్టాతో బుకాయిస్తూ.. రస్తా స్థలాన్ని ఆక్రమించి, అనుమతులు లేకుండా దౌర్జన్యంగా ఇంటి నిర్మాణానికి పునాదులు తీసి బేస్‌మట్టం వేసినట్లు వాపోయారు. పునాదులు తొలగించి కాలనీ వాసులకు రాకపోకలకు అనువుగా రస్తా ఉండేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అంజలి, సురేశ్, రామాంజినమ్మ, ముక్కన్న, దుగ్గన్న, నాగరాజు తదితరులు కోరారు. ఈ విషయమై తహసీల్దారు రజాక్‌వలి వివరణ కోరగా, ఇంటి నిర్మాణం నిలుపుదల చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి తాఖీదులు జారీ చేసినట్లు చెప్పారు.

## రైళ్ల రద్దుతో కష్టాలు రెండింతలు



అనంతపురం:సెలవులు పూర్తి చేసుకొని విద్యార్థులు బడులదారి పట్టారు. ఉద్యోగులు విధులకు బయలుదేరారు. విద్యార్థులు, ఉ ద్యోగులు నగరాలకు చేరుకునే క్రమంలో అనంతపురం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ అమాంతం పెరిగింది. రిజర్వేషన్ లభించకపోయినా సాధారణ టికెట్లు తీసుకొని తమ ప్రయాణాలను సాగించారు. డబ్లింగ్ పనులతో ఉన్న రైళ్లలో కొన్ని రద్దు కావడంతో నడుస్తున్న రైళ్లలో ఇరుకు బోగీలలో ప్రయాణాలు సాగించారు. మూడు రోజుల నుంచి రైల్వేస్టేషన్‌లో రద్దీ కొనసాగుతోంది. ఆదివారం మరింత పెరిగింది. అనంతపురం నుంచి విజయవాడ, హైదరాబాద్ వైపు వెళ్లే రైళ్లలో రద్దీ అధికంగా ఉంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఎలాంటి ప్రత్యేక రైళ్లు నడపలేదు. బెంగళూరు– ధర్మవరం మధ్య డబ్లింగ్ పనులు జరుగుతుండటంతో వారాంతపు రైళ్లు కొన్నింటిని రద్దు చేశారు. యశ్వంతపూర్– కాచిగూడ(17603/04) రైలు కూడా ధర్మవరం– కాచిగూడ మధ్య నడుపుతున్నారు. కొంత హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులకు సీట్లు లభిస్తున్నాయి. యశ్వంతపూర్– మచిలీపట్నం మధ్య నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17211/12) రైలు రద్దు కావడంతో విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బెంగళూరు– విజయవాడ మధ్య నడిచే ప్యాసింజర్ రైలు లేకపోవడంతో ప్రయాణికుల కష్టాలు మరింతగా పెరిగాయి. సాధారణ రోజుల్లో రిజర్వేషన్ లేకుండా సుమారుగా 1,200 నుంచి 1500 మంది ప్రయాణాలు సాగిస్తారు. ఇవి కాకుండా రిజర్వేషన్ బోగీలలో వీటికి 4 రెట్లు అధికంగా రాకపోకలు సాగించారు. మూడురోజులుగా ఈ సంఖ్య బాగా పెరిగింది.

## పోషణ భారం.. పూటగడవడం గగనం!



సచివాలయం,: కనీస వేతనం, గ్రాట్యుటీ వంటి డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె నానాటికి బలోపేతం అవుతోంది. ఏ శాఖలోనూ జరగని విధంగా నలభై రోజుల సుదీర్ఘంగా నిరసన సాగుతోంది. వేతనాలు రాకపోవడం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయకపోవడంతో అంగన్‌వాడీలు నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబాల పోషణ భారంగా మారింది. రోజువారి జీవనమే కష్టమైంది. రోజూ నిరసనలో పాల్గొంటున్న సిబ్బందిని కదిపితే వారి వ్యథ అంతాఇంతా కాదు. రోజూ ఇంటి ఖర్చులకే అష్టకష్టాలు పడాల్సి వస్తోందంటూ కంటతడి పెడుతున్నారు. పిల్లలు చదువులు, ఫీజులు, నిత్యావసర సరకులు, ఇంటి అద్దెలు.. ఇలాంటి వాటికి డబ్బులు చాలక నరకయాతన అనుభవిస్తున్నారు. అనంత, శ్రీసత్య సాయి జిల్లాల పరిధిలో 9 వేల మందికిపైగా అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకులు ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికే ఒకటిన్నర నెల వేతనాన్ని కోల్పోయారు. పుండుమీద కారం చల్లినట్లుగా.. ఎస్మా, షోకాజ్ నోటీసులు అంటూ ప్రభుత్వం బెదిరింపు ధోరణికి ఒడిగట్టింది. తినడానికే తిండిలేక ఇక్కట్లు పాలైన సిబ్బందిని మరింత వేధింపులకు గురి చేస్తోంది. ఈ క్రమంలో కొందరు అంగన్‌వాడీల జీవనవెతలు..

## సకాలంలో వైద్యం అందక గాల్లో కలుస్తోన్న ప్రాణాలుపట్టించుకోని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

చిత్తూరు: జిల్లాలో జాతీయ రహదారులు అధికంగా ఉన్నాయి. ప్రయాణాలు పెరిగాయి. వాహనాల వేగమూ ఎక్కువైంది. ఈ నేపథ్యంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలతో మనుషుల ప్రాణాలు గాల్లో కలవడం, శాశ్వత అంగ వైకల్యం సంభవించడం వంటి ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. రెప్పపాటులో జరుగుతున్న ప్రమాదాలు కుటుంబాలను అతలాకుతలం చేస్తున్నాయి. అదే గాయపడ్డ వ్యక్తికి సకాలంలో ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తే ప్రాణాపాయం నుంచి గట్టెక్కించవచ్చు. ఇందుకు ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటు ఎంతో ఆవశ్యకం. అందులో నిపుణులైన వైద్యులను నియమిస్తే బాధితుడు త్వరగా కోలుకుని సాధారణ జీవితాన్ని గడపటానికి అవకాశం ఉ ంటుంది. ఇంతటి కీలకమైన కేంద్రాల ఏర్పాటు జిల్లాలో ప్రతిపాదనల దశకే పరిమితమైంది. ఈ అంశంపై ముగ్గురు మంత్రులు, ఇద్దరు ఎంపీలు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలన్నా జాతీయ రహదారులే ఆధారం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న చిత్తూరు– తచ్చూరు, బెంగళూరు– చెన్నై ఎక్స్‌ప్రెస్ వే మినహా చిత్తూరు– తిరుపతి, చెన్నై– బెంగళూరు, కడప– చెన్నై, కర్నూలు– రాణిపేట తదితర రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వాహనదారులు గమ్యస్థానం చేరుకోవడానికి అధిక వేగంతో వెళుతున్నారు. వాహనాలు అదుపు తప్పడం, ముందు వెళుతున్న వాహనాన్ని ఢీ కొడుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతినెలా సుమారు 30 మంది వరకు ప్రాణాలు కోల్పోతుండగా దాదాపు 60– 70 మంది క్షతగాత్రులవుతున్నారు. వీటితోపాటు మంటలు అంటుకోవటం, ప్రమాదవశాత్తు ఇంటి మీద నుంచి కింద పడటం లాంటి సందర్భాల్లో ట్రామా సేవలు ఎంతో అవసరం. నెల్లూరు



మళ్లించినా కళ్లప్పగించి..: గతంలో జిల్లా వైద్యశాలకు ట్రామా కేర్ కేంద్రం మంజూరు కాగా నెల్లూరులోని ప్రజాప్రతినిధులు అక్కడికి మళ్లించుకున్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో నగరి, పలమనేరు, కుప్పం ప్రాంతీయ ఆసుపత్రుల్లో ట్రామా కేర్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. ఇప్పుడైనా ప్రజాప్రతినిధులు స్పందిస్తే జిల్లా కేంద్రంలోనైనా ట్రామా కేర్ కేంద్రం మంజూరయ్యే అవకాశం ఉంది. ఒక్కటీ లేక..: జిల్లావ్యాప్తంగా ట్రామా కేంద్రం ఒక్కటి కూడా లేదు. డీఆర్సీ, జడ్పీ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు ఈ అంశంపై ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప ప్రభుత్వంపై ఏమాత్రం ఒత్తిడి చేయడంలేదు. దీంతో జిల్లా, ప్రాంతీయ, సామాజిక ఆసుపత్రుల్లో నామమాత్రంగా చికిత్స చేసి పంపిస్తున్నారు. మరింత మెరుగైన వైద్యానికి తిరుపతి, వేలూరుకు వెళ్లాల్సి వస్తోంది. కుప్పం వాసులు

## 400 మంది తెదేపాలో చేరిక



గోకవరం,: గోకవరం సొసైటీ (ఎల్ఎస్‌సీఎస్) ఛైర్మన్ గాజింగం సత్తిబాబు తన అనుచరులు 400 మందితో కలిసి తెదేపాలో చేరడంతో మరింత బలం వచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. కృష్ణునిపాలెంలోని గోపికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తిబాబు, ఆయన అనుచరులకు నెహ్రూ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి మంత్రిగా, ఎంపీగా పనిచేసిన వైకాపా ఇన్‌ఛార్జి తోట నరసింహం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని ప్రశ్నించారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నాలుగు మండలాల్లో నాలుగు పరిశ్రమలు తెచ్చి నాలుగు వేల మంది యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. విశ్వవిద్యాలయం, సాగునీటి ప్రాజెక్టులను తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం నెహ్రూ, సత్తిబాబులను పార్టీ నాయకులు భారీ గజమాలతో సత్కరించారు. తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## అరటి తోట ధ్వంసం.. రూ.40 లక్షల నష్టం

కర్నూలు : నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం కడమలకాల్వ గ్రామంలో ఆరెకరాల పొలంలోని అరటి తోటను అధికార పార్టీ నేతలు సుమారు 30 మంది ధ్వంసం చేశారు. ఈ ఘటన బాధితుడు ఖాద్రి రమణగౌడ్ మాట్లాడుతూ తాను రామసుబ్బయ్య దగ్గర 2022లో మూడేళ్ల కాలానికి ఆరెకరాలు కౌలుకు తీసుకున్నట్లు చెప్పారు. కౌలు ఒప్పందం 2025 ఏప్రిల్ నెలాఖరు వరకు ఉందని.. కౌలుకు ఇచ్చిన కొద్ది రోజులకే రామసుబ్బయ్య ఆ పొలాన్ని బగ్గి వీరారెడ్డి, మేకల పావని అనే వారికి ఒక్కొక్కరికి మూడెకరాల చొప్పున అమ్మేశారని చెప్పారు. పొలాన్ని కొనుగోలు చేసిన వీరారెడ్డి, పావనిలు పొలాన్ని ఖాళీ చేయాలని తనను కోరారని.. కౌలు సమయం ఉందని, అరటి పంట కోసం భారీగా పెట్టుబడి పెట్టానని చెప్పడంతో కొద్దిరోజులు నిరీక్షించారని చెప్పారు. కౌలు సమయం పొడిగించాలని, గుత్త చెల్లిస్తానని చెప్పినా వారు నిరాకరించంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించానని తెలిపారు. ఈ క్రమంలోసుమారు 30 మంది వ్యక్తులు ఆరెకరాల్లోని పంటను ధ్వంసం చేశారని.. రూ.40 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా బాధిత రైతు, ప్రస్తుత భూ యజమాని ఇద్దరూ వైకాపాకు చెందిన వారే కావడం గమనార్హం. గతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు పొలంలో కరెంటు పెట్టి తనను చంపేందుకు ప్రయత్నించారని రమణగౌడ్ ఆరోపించారు. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్తు వైరును పొలంలో పెట్టారని... చూసుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. సోమవారం కొందరు పంట ధ్వంసం చేస్తుండగా తన కుమారుడు వారిని చూశారని.. పొలంలోకి అడుగుపెడితే పీక కోయండంటూ కొందరు అరవడంతో



భయపడి అక్కడి నుంచి వచ్చేశారని ఆరోపించారు. పంట ధ్వంసం చేశారంటూ ఫిర్యాదు పత్రం రాసి బండి ఆత్మకూరు పోలీసులకు ఇస్తే వారు కనీసం తీసుకోలేదని రమణగౌడ్ ఆరోపించారు. ఇది సివిల్ వివాదమని, న్యాయస్థానానికి వెళ్లి తేల్చుకోవాలని సూచించారంటూ కన్నీరుమున్నీరయ్యారు. చట్టబద్ధంగా అగ్రిమెంటు రాసుకుని, కౌలు కార్డు కూడా తీసుకుని, ఇ–క్రాప్‌లోనూ తాను కౌలుకు తీసుకున్నట్లు రాయించుకుని సాగు చేస్తున్నానని చెప్పారు. పంట మొత్తం ధ్వంసమై తీవ్రంగా నష్టపోయినా పోలీసులు నిందితులపై కేసు నమోదు చేయలేదని చెప్పారు. దీనిపై బుధవారం ఎస్పీని ఆశ్రయిస్తానని పేర్కొన్నారు. ఈ విషయమై బండి ఆత్మకూరు ఎస్సై మల్లికార్జున మాట్లాడుతూ కౌలు పొడిగింపు వివాదం ఇప్పటికే న్యాయస్థానంలో ఉందని.. అందుకే ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకోవాలని చెప్పామన్నారు.


## టిడ్కో భవనాల్లో దొంగలుపడ్డారు..



పుట్టపర్తి,:తాము అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేదకు సొంతింటి కల సాకారం చేస్తామని ప్రతిపక్ష నేత హెూదాలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నిరుపేదల కోసం నిర్మిస్తున్న టిడ్కో సామూహిక భవన నిర్మాణ పనులన్నిటినీ నిలిపివేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారులు పనులు ఆపేశారు. భద్రతా సిబ్బందికి వేతనాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో వారు విధులు గాలికి వదిలేశారు. నిర్మాణాల్లో నాలుగున్నరేళ్లలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయకుండా అటకెక్కించడంతో అంతటా పిచ్చి మొక్కలు పెరగడం, పర్యవేక్షణలేక అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. గుత్తేదారులు, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎవరికి కావాల్సిందివారు తీసుకెళుతున్నారు. ఇనుము, కంకర, ఇసుక, నిర్మాణ సామగ్రి ఇలా.. ఏది దొరికితే అది పట్టుకెళుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. అధికార పార్టీ నేతల అండతోనే కొందరు ఇనుము, ఇతర సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. కనీసం అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు కూడా లేవు.వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడి నిర్మాణాలు అక్కడే అర్ధాంతరంగా నిలిచిపోయాయి. తెదేపా హయాంలో పుట్టపర్తిలో 432, కదిరిలో 1,104, హిందూపురంలో 1,200, ధర్మవరంలో 1,448 చొప్పున టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఇందులో ధర్మవరంలో మినహా అన్నిచోట్లా నిర్మాణ సామగ్రి దొంగలపాలవుతోంది. వైకాపా వచ్చాక.. తెదేపాపై కక్షతో పనులు అటకెక్కించారు.ఇనుము, కంకర, ఇసుక, నిర్మాణ సామగ్రి ఇలా.. ఏది దొరికితే అది పట్టుకెళుతున్నా పట్టించుకునే నాథులే కరవయ్యారు. అధికార పార్టీ నేతల అండతోనే కొందరు ఇనుము, ఇతర సామగ్రి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. గుత్తేదారులు నిల్వ చేసుకున్న ఇనుము, కంకర, ఇసుకతో పాటు సామగ్రిని దొంగలు మాయం చేస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఇనుప కడ్డీలు తొలగించి తీసుకువెళుతున్నారు. వాటివైపు కన్నెత్తి చూసే నాథులే లేకపోవడంతో.. చోరీల పరంపర యథేచ్ఛగా సాగుతోంది.

## రూ.34కోట్ల విలువైన పనుల్లో డోలాయమానం

పి.గన్నవరం,: నియోజకవర్గంలో ప్రజలకు రక్షిత మంచినీరు అందించేందుకు మంజూరైన జల్‌జీవన్‌మిషన్ నిధులు రూ.34కోట్లతో చేపట్టే పనుల్లో డోలాయమాన పరిస్థితి నెలకొంది. రెండో విడతగా పనులు చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. టెండరు ఖరారు కావడం గుత్తేదారుడు అగ్రిమెంట్ రాయటం వంటి ప్రక్రియ పూర్తయినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పనులు చేపట్టేందుకు గుత్తేదారుడు సిద్ధంగా ఉన్నారు. అయితే ఇటీవల నియోజకవర్గంలో చోటుచేసుకున్న తాజాపరిణామాలతో పనులు ప్రారంభించే విషయంలో ఎవరికి చెప్పాలి... చెబితే ఎలాంటి పరిణామాలు వస్తాయనే మీమాంసలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ఉన్నట్టు తెలిసింది. ఇప్పటి వరకు గుత్తేదారులు, అధికారులు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును సంప్రదించేవారు. కాగా పి.గన్నవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జడ్పీఛైర్మన్ వేణుగోపాలరావును ప్రకటించిన విషయం తెలిసిందే. తాజారాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరు ప్రజాప్రతినిధులకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే వారు ఎలా స్పందిస్తారనే సందేహం సదరు ఇంజినీరింగ్ శాఖ అధికారుల్లో నెలకొంది. ఇప్పటికే ఒక ప్రజాప్రతినిధికి సంబంధింత పనులు మంజూరైన విషయాన్ని ఆ అధికారులు తెలియజేసిన సందర్భంలో భవిష్యత్తులో ఎన్నికల కోడ్ వస్తే పనులు ప్రారంభించేందుకు వీలుండదు కాబట్టి పనులు చేసుకుంటూ ముందుకెళ్లాలని ఆయన తన అభిప్రాయాన్ని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని ఇంకో ప్రజాప్రతినిధికి తెలియజేయాల్సి ఉంది. ఆయన నుంచి ఏ విధమైన సమాధానం వస్తుందోనంటూ అధికారులు డోలాయమాన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పనులు మొదలుపెట్టాలంటే శంకుస్థాపన కార్యక్రమాలు ఏర్పాటుచేసి శిలాఫలకాలను ఆవిష్కరింపజేయాలి. నియోజకవర్గంలో మంజూరైన రూ.34కోట్ల విలువైన పనుల్లో పి.గన్నవరం మండలంలో రూ.10కోట్లు, అంబాజీపేట మండలంలో రూ.10కోట్లు, అయినవిల్లి మండలంలో రూ.5కోట్లు, మామిడికుదురు మండలంలో రూ.9కోట్లు ఉన్నాయి.



## నిధులొచ్చేనా... నష్టం పూడేనా?



తిరుపతి: ఒండేళ్ల కిందట నవంబరులో కురిసిన భారీ వర్షానికి జిల్లా పరిధిలోని కల్వర్టులు, రహదారులు పెద్ద ఎత్తున దెబ్బతిన్నా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. మిగ్‌జాం తుపానుకు జిల్లా వ్యాప్తంగా రహదారులకు రూ.391.77 కోట్ల మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. తిరుపతి డివిజన్ పరిధిలో 62, గూడూరు డివిజన్ పరిధిలో 88 రహదారులు, ఆరు కల్వర్టులు దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. ఈసారైనా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇచ్చి ప్రయాణ నరకాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోంది. రెండేళ్ల కిందట దెబ్బతిన్న కల్వర్టులు, హైలెవల్ వంతెనలు, రహదారుల నిర్మాణానికి రూ.166.53 కోట్లు ఖర్చవుతుందని అంచనావేసి ప్రభుత్వానికి నివేదించినా ఫలితం లేకుండాపోయింది. ఇప్పటికీ తాత్కాలిక వంతెనలపైనే వాహనదారులు ప్రయాణించాల్సిన దుస్థితి. ఇవి ప్రమాదకరంగా ఉండటంతో ఆందోళన వ్యక్తమవుతోంది. తాత్కాలికంగా చేపట్టిన పనులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేయడంలేదు. దీంతో పనులు చేపట్టేందుకు గుత్తేదారులు వెనుకాడుతున్నారు. ప్రభుత్వం రెండేళ్ల కిందట దెబ్బతిన్న వంతెనలతోపాటు మరమ్మతులు చేయాల్సిన వాటికి నిధులు విడుదల చేస్తే వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మిగ్‌జాం తుపాను కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లింది.


# సీనియర్ సిటిజెన్స్‌కు బంపర్ ఆఫర్..
# ఈ బ్యాంకుల్లో భారీగా పెరిగిన ఎఫ్‌డీ వడ్డీ రేట్లు

సురక్షిత పెట్టుబడి పథకాలలో అత్యంత ప్రజాదరణ పొందినవి ఫిక్స్‌డ్ డిపాజిట్లు. వీటిల్లో కచ్చితమైన రాబడితో పాటు అధిక వడ్డీ వస్తుండటంతో అందరూ వీటిల్లో పెట్టుబడులు పెడుతున్నారు. అయితే ఈ పథకంలో వడ్డీ రేట్లు అన్ని చోట్ల ఒకే రకంగా ఉండవు. ఒక్కోచోట ఒక్కో రకమైన వడ్డీరేట్లు ఉంటాయి. కొన్ని బ్యాంకులు అధిక వడ్డీ రేట్లు ఇస్తున్నాయి. ముఖ్యంగా సీనియర్ సిటీజెన్స్ కు ఎక్కువ వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), కర్ణాటక బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్‌లు వడ్డీ రేటును పెంచాయి. సీనియర్ సిటిజన్‌లు గరిష్టంగా వీటిని పొందవచ్చు 8.25 శాతం. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవి.. 2024 జనవరి 15న రేట్ రివిజన్ తర్వాత బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు గరిష్టంగా 7.75 శాతం పొందవచ్చు. అంటే ఇది సీనియర్లకు కనీసం 50 బేసిస్ పాయింట్ల అదనపు రేట్లను అందిస్తుంది. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల కంటే తక్కువ వరకు, ఇది సీనియర్లకు 7.35 శాతం, రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల వరకు 7.75 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు 7.15 శాతం అందిస్తుంది. ఐదు సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.50 శాతం, ప్రత్యేక 399 రోజుల పదవీకాలం లేదా బరోడా తిరంగా ప్లస్ డిపాజిట్ స్కీమ్లో అయితే 7.65 శాతం పొందవచ్చు. 2024, జనవరి 19న ఈ రేట్లను సవరించింది. సీనియర్ సిటిజన్‌లకు గరిష్టంగా 7.75 శాతం, సూపర్ సీనియర్ సిటిజన్‌లకు (80 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు) 8.00 శాతం ఆఫర్ చేస్తోంది. ఇది ఒక సంవత్సరానికి 7.25 శాతం, 398 రోజుల ఎఫ్డీలకు ఒక సంవత్సరం, 399 రోజులకు 7.75 శాతం, 400 రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు అన్ని పదవీకాలాలకు 6.50 శాతం అందిస్తుంది. సీనియర్ సిటిజన్లకు అందుబాటులో ఉన్న రేట్ల కంటే సూపర్ సీనియర్లు 0.25 శాతం అదనంగా పొందుతారు. దీని ప్రకారం ఒక సంవత్సరం నుంచి 398 రోజులకు 7.50 శాతం, 399 రోజులకు 8.00 శాతం, 399 రోజుల నుంచి 10 సంవత్సరాల కంటే ఎక్కువ ఎఫ్డీలకు 6.75 శాతం లభిస్తోంది. ఈ బ్యాంకు ఈనెలలో రెండో సారి వడ్డీ రేటును సవరించింది. తాజా సవరణ తర్వాత, సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.75 శాతం అందిస్తుంది. ఒక సంవత్సరం నుంచి రెండేళ్ల ఎఫ్‌డీలకు 7.35 శాతం, రెండేళ్ల నుంచి ఐదేళ్లకు పైబడిన డిపాజిట్లకు 6.90 శాతం, ఐదేళ్ల నుంచి 10 సంవత్సరాలకు పైబడిన వాటికి 6.30 శాతం. వీటిలో ఒక సంవత్సరం కంటే ఎక్కువ ఐదు సంవత్సరాల ఎఫ్డీల వరకు సీనియర్‌లకు అందించే అదనపు 0.40 శాతం, ఐదు సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల ఎఫ్డీల వరకు అదనంగా 0.50 శాతం ఉన్నాయి. 375 రోజుల నుంచి 444 రోజుల ప్రత్యేక ఎఫ్డీల కోసం, ఇది వరుసగా 7.50 శాతం, 7.65 శాతం అందిస్తుంది. ఈ బ్యాంకు 2024, జనవరి 17న వడ్డీ రేట్లను సవరించింది. సీనియర్లకు అత్యధికంగా 7.75 శాతం ఆఫర్ చేసింది. ఒక సంవత్సరం నుంచి రెండు సంవత్సరాల ఎఫ్డీలకు ఇది 7.30 శాతం (375 రోజులు, 444 రోజులు మినహా), రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల లోపు వరకు 7.50 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల వరకు 7.00 శాతం, ఐదు సంవత్సరాల నుంచి



10 సంవత్సరాలకు పైగా ఉన్న డిపాజిట్లకు 6.75 శాతం ఉంటుంది. కాల్ చేయదగిన ఎఫ్డీలు అని పిలువబడే 375 రోజులు, 444 రోజుల ప్రత్యేక పదవీకాల ఎఫ్డీ కోసం, ఇది సీనియర్ సిటిజన్‌లకు వరుసగా 7.60 శాతం, 7.75 శాతం అందిస్తుంది. ఈ ప్రత్యేక ఎఫ్డీలు మార్చి 31 వరకూ ఓపెన్ అయి ఉంటాయి. సీనియర్ సిటిజన్లు 500 రోజుల ఎఫ్డీలపై గరిష్టంగా 8.25 శాతం పొందవచ్చు. బ్యాంక్ జనవరి 17, 2024న రేట్లను సవరించింది. ఒక సంవత్సరానికి 7.30 శాతం, 13-నెలల కంటే తక్కువ ఎఫ్‌డీలకు 13 నెలలకు 7.80 శాతం నుంచి 499-రోజుల ఎఫ్‌డీలకు, 500-రోజుల ఎఫ్‌డీలకు 8.25 శాతం రేటును అందిస్తోంది. 501 రోజుల నుంచి 21 నెలల వరకు, వడ్డీ 7.80 శాతం, 21 నెలల నుంచి మూడు సంవత్సరాల కంటే తక్కువ వరకు, ఇది 7.55 శాతం, మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలానికి 7.50 శాతం, ఐదు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ కాలానికి 7.25 శాతం అందిస్తుంది.

## శరీరంలో పొటాషియం లోపిస్తే ఏమి అవుతుందో తెలిస్తే షాక్ అవుతారు




మనం ప్రతి రోజు తీసుకొనే ఆహారంలో ఎన్నో విటమిన్స్,మినరల్స్ ఉంటాయన్న సంగతి మనకు తెలిసిందే.అలాంటి ముఖ్యమైన పోషకాల్లో పొటాషియం కూడా ఒకటి. ఈ పొటాషియం అనేది మన శరీరంలో కండరాల కదలికలకు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, ద్రవాలు నియంత్రణలో కీలకమైన పాత్రను పోషిస్తుంది.ఈ రోజుల్లో సరైన పోషకాహారం తీసుకోకపోవటం వలన చాలా మందిలో పొటాషియం లోపం వస్తుంది. అసలు పొటాషియం లోపిస్తే ఏమి జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. నీరసం,అలసట ఎక్కువగా తరచుగా అనిపిస్తూ ఉంటే పొటాషియం లోపించిందని గుర్తించాలి. రక్తంలో పొటాషియం స్థాయిలు తగ్గితే కండరాలు బలహీనంగా మారి అలసట కలుగుతుంది.ఏ పని చేయాలన్న నిస్సత్తువుగా ఉండి ఆసక్తి అనేది అసలు ఉండదు. రక్తంలో పొటాషియం లోపించటం వలన కండరాలు బలహీనం అయ్యి విపరీతమైన నొప్పులు వస్తాయి. జీర్ణ వ్యవస్థ పనితీరు మందగించి తీసుకున్న ఆహారం సరిగా జీర్ణం కాక గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయి. రక్తంలో పొటాషియం లోపించినప్పుడు ఆ ప్రభావం గుండె మీద కూడా పడుతుంది.గుండె కొట్టుకొనే విధానంలో హెచ్చుతగ్గులు ఉంటాయి.ఇది గుండె సమస్యలకు దారి తీస్తుంది.

# పన్ను ఆదా ప్రయోజనాన్ని ఇచ్చే ఫండ్స్

ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచే పన్ను ఆదా పథకాల్లో ఇన్వెస్ట్‌మెంట్ ప్రారంభించడం మంచి ఆలోచన అవుతుంది. ఎందుకంటే ఆర్థిక సంవత్సరం ముగింపునకు వచ్చే సరికి ప్రణాళిక మేరకు పెట్టుబడులు సులభంగా పూర్తి చేసుకోవచ్చు. తద్వారా ఆశించిన మేర పన్ను ఆదాకు మార్గం సుగమం చేసుకోవచ్చు. అయితే, ప్రతి నెలా ప్రణాళికాబద్ధంగా ఇన్వెస్ట్ చేయడం కాకుండా, ఆర్థిక సంవత్సరం చివర్లో పన్ను ఆదా సాధనాల్లో ఏకమొత్తంలో ఇన్వెస్ట్ చేసే వారు కూడా పెద్ద సంఖ్యలోనే ఉంటారు. అలాంటి వారు ఈ తరుణంలో ఈక్విటీ పెట్టుబడులతోపాటు, పన్ను ఆదా ప్రయోజనాన్ని ఇచ్చే ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్‌ను పరిశీలించొచ్చు. ఈ విభాగంలో మంచి పనితీరు చూపిస్తున్న పథకాల్లో మిరే అస్సెట్ ట్యాక్స్ సేవర్ ఒకటి. మూడేళ్ల లాకిన్ ఉండే ఈ పథకంలో రూ.1.5 లక్షల పెట్టుబడిపై సెక్షన్ 80సీ కింద పూర్తి పన్ను మినహాయింపులు సొంతం చేసుకోవచ్చు. ఈ పథకం 2015 డిసెంబర్‌లో ప్రారంభం కాగా, నాటి నుంచి నేటి వరకు ఏటా 18.73 శాతం చొప్పున పెట్టుబడులపై ప్రతిఫలాన్ని అందించింది. గడిచిన ఆరు నెలల కాలంలో రాబడులు 14.51 శాతంగా ఉన్నాయి. ఏడాది కాలంలో రాబడి 17.30 శాతంగా ఉంది. మూడేళ్లలో 18 శాతం, ఐదేళ్లలో 19.21 శాతం, ఏడేళ్లలో ఏటా 18.55 శాతం చొప్పున ఇన్వెస్టర్లకు రాబడులను తెచ్చి పెట్టింది. ఈ పథకం రాబడులకు ప్రామాణికంగా పరిగణించే బీఎస్ఈ 500 టీఆర్ఐ (టోటల్ రిటర్న్ ఆన్ ఇండెక్స్)తో పోలిస్తే ఐదు, ఏడేళ్ల కాలంలో ఈ పథకంలో రెండు శాతం అధిక రాబడులు ఉన్నాయి. ఈక్విటీ ఎల్ఎస్ఎస్ విభాగం కంటే కూడా ఇవే కాలాల్లో ఈ పథకమే మెరుగ్గా పనిచేసింది. ప్రస్తుతం ఈ పథకం నిర్వహణలో 20431 కోట్ల ఆస్తులు ఉన్నాయి. పెట్టుబడిపై




ఇన్వెస్టర్ల నుంచి వసూలు చేసే ఎక్స్‌పెన్స్ రేషియో 1.58 శాతంగా ఉంది. 2017 నుంచి ఈక్విటీల్లో పూర్తి మొత్తంలో ఇన్వెస్ట్ చేస్తూ వస్తోంది. ప్రస్తుతం తన నిర్వహణలోని ఆస్తుల్లో 98.35 శాతం ఈక్విటీలకు కేటాయించింది. మిగిలిన 1.65 శాతం నగదు నిల్వల రూపంలో ఉంది. ఈక్విటీ పెట్టుబడుల్లోనూ 67 శాతం లార్జ్‌క్యాప్ కంపెనీల్లోనే ఉన్నాయి. మిడ్‌క్యాప్ కంపెనీలకు 25 శాతం కేటాయించగా, స్మాల్‌క్యాప్ కంపెనీల్లో 8.41 శాతం పెట్టుబడులు కలిగి ఉంది. పోర్ట్‌ఫోలియోలో మొత్తం 72 స్టాక్స్ ఉన్నాయి. పెట్టుబడుల పరంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు పెద్ద పీట వేసింది. 30.50 శాతం మేర పెట్టుబడులు ఈ రంగానికి చెందిన కంపెనీలకే కేటాయించింది. మొదటి నుంచి ఈ పథకం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగ కంపెనీలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. సేవల రంగ కంపెనీలకు 10 శాతం, ఇంధన రంగ కంపెనీలకు 9 శాతం, టెక్నాలజీ కంపెనీలకు 8.57 శాతం, హెల్త్‌కేర్ కంపెనీలకు 6.40 శాతం చొప్పు పెట్టుబడుల్లో కేటాయింపులు చేసింది.

# పొదుపు చేయాలంటే వ్యూహం తప్పనిసరి..

భారతదేశంలో ప్రజలను పెట్టుబడివైపు ప్రోత్సహించేలా వివిధ పెట్టుబడి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఏ పథకానికి ఆ పథకం ప్రత్యేక లక్షణాలతో ఉంటుంది. నెలవారీ ప్రీమియం చెల్లించే పథకాలతో పాటు ఒకేసారి వచ్చిన సొమ్మును పొదుపు చేసుకునేలా వివిధ పథకాలు ఎక్కువ ఆదరణ పొందాయి. వీటిల్లో జాతీయ పొదుపు ధ్రువీకరణ పత్రం విస్తృతంగా ప్రజలను ఆకట్టుకున్న పెట్టుబడి ఎంపికగా ఉంది. ఎన్ఎస్‌సీ అనేది స్థిర ఆదాయ పెట్టుబడి ప్రోగ్రామ్. ఇది హామీ ఇవ్వబడిన రాబడితో సురక్షితమైన, నమ్మదగిన ఎంపికను అందిస్తుంది. పన్ను ప్రయోజనాలు, ఆకర్షణీయమైన రాబడి రేట్ల కారణంగా మధ్యతరహా పెట్టుబడిదారులలో ప్రజాదరణ పొందింది. ఎన్ఎస్‌సిలు ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించిన కాలానుగుణ వడ్డీ రేటు సవరణలకు లోనవుతాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం (జనవరి-మార్చి) నాలుగో త్రైమాసికంలో ప్రస్తుత ఎన్ఎస్‌సీ వడ్డీ రేటు సంవత్సరానికి 7.7 శాతంగా ఉంది. ఈ రేటు మునుపటి త్రైమాసికంతో (అక్టోబర్-డిసెంబర్ 2023) స్థిరంగా ఉంది. వడ్డీ ఏటా సమ్మేళనం చేస్తారు. అయితే ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఎలాంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయో? ఓసారి తెలుసుకుందాం. ఎన్ఎస్‌సీలో పెట్టుబడి అనేది ఒక సాధారణ ప్రక్రియ. ఇది రెండు ప్రాథమిక మార్గాలను అందిస్తుంది. ఆఫ్‌లైన్ (ఫిజికల్ సర్టిఫికేట్), ఆన్‌లైన్ (ఈ-మోడ్) ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు. ఈ నేపథ్యంలో ఆఫ్‌లైన్ పెట్టుబడి విధానం గురించి చూద్దాం. ఎన్ఎస్‌సీలు భారతదేశంలోని ఏదైనా పోస్టాఫీసు శాఖలో కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంటాయి.అక్కడ ఫారమ్‌ను తీసుకుని మీ వివరాలు, ప్రాధాన్య డిపాజిట్ మొత్తం, ఎంచుకున్న మెచ్యూరిటీ వ్యవధి (ప్రస్తుతం 5 సంవత్సరాలకు పరిమితం), నామినీ సమాచారాన్ని పూరించండి. మీ గుర్తింపు రుజువు పత్రాలైన ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చిరునామా రుజువు పత్రాలైన ఆధార్ కార్డు, ఓటర్ ఐడీతో పాటు స్వీయ




ధ్రువీకృత కాపీలను సమర్పించాలి.అనంతరనం మీరు నగదు రూపంలో లేదా చెక్కు ద్వారా చెల్లింపును పెట్టవచ్చు. ఈ పథకంలో కనీస పెట్టుబడి రూ. 100గా ఉంటే గరిష్ట పెట్టుబడికి మాత్రం పరిమితి లేదు. సంబంధిత అధికారులు మీకు ఫిజికల్ సర్టిఫికేట్‌ను రూపొందించి జారీ చేస్తారు. ఇది మీ పెట్టుబడికి సాక్ష్యంగా ఉపయోగపడుతుంది కాబట్టి దానిని సురక్షితంగా నిల్వ ఉంచుకోండి.ఆన్‌లైన్‌లో పెట్టుబడి ఇలా మీరు పోస్టాఫీసులో సేవింగ్స్ ఖాతాను కలిగి ఉంటే, ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ కలిగి ఉంటే మీరు ఎన్ఎస్‌సీలో ఆన్‌లైన్ పెట్టుబడులు పెట్టవచ్చు. జనరల్ సర్వీసెస్కి నావిగేట్ చేసి సర్వీస్ రిక్వెస్ట్‌లుపై క్లిక్ చేయాలి. "కొత్త అభ్యర్థనలు" ఎంపిక చేసి ఆపై ఎన్ఎస్‌సీ ఖాతా తెరవండి అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ డిపాజిట్ మొత్తాన్ని ఇన్‌పుట్ చేసి, మీ పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాతో అనుబంధించిన డెబిట్ ఖాతాను ఎంచుకోండి. నిబంధనలు మరియు షరతులకు అంగీకరించి మీ లావాదేవీ పాస్‌వర్డ్‌ను అందించాలి. అనంతరం డిపాజిట్ రసీదు డౌన్‌లోడ్ చేసుకోవాలి.

# మూలధన పెట్టుబడులకే అగ్రప్రాధాన్యం



న్యూఢిల్లీ: దేశంలో ప్రైవేటు పెట్టుబడులు ఇప్పటికీ ప్రోత్సాహకరంగా లేకపోవటంతో బడ్జెట్లో ప్రభుత్వం మూలధన పెట్టుబడులను (క్యాపెక్స్) మరింతగా పెంచటంపై దృష్టి సారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆర్థిక వృద్ధిని ఉత్తేజితం చేయడం కోసం మౌలిక వసతులపైనే అధికంగా దృష్టి పెట్టే వీలుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు..

ఏప్రిల్, మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. కొవిడ్-19 తర్వాత ప్రభుత్వం క్యాపెక్స్‌కే ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా ఆర్థిక రంగం నిద్రాణ స్థితి నుంచి మేల్కొని పరుగులు తీయడం ప్రారంభించింది. ఫలితంగా గత మూడేళ్ల కాలంలో 7 శాతం వృద్ధిని నమోదు చేస్తూ వస్తోంది. ప్రపంచంలోని పెద్ద ఆర్థిక వ్యవస్థలన్నింటిలో ఇదే అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం మూలధన పెట్టుబడులకు రూ.10 లక్షల కోట్లు కేటాయించింది. 2020-21లో ఇది రూ.4.39 లక్షల కోట్లు కాగా 2022-23లో 35 శాతం పెంచి రూ.7.5 లక్షల కోట్లు కేటాయించారు. 2023-24 బడ్జెట్లో ఇది 37.4 శాతం పెరిగింది. ఆ రకంగా చూసినట్టయితే రాబోయే బడ్జెట్లో కూడా భారీ మొత్తంలో నిధులు ఇందుకు కేటాయించే ఆస్కారం ఉందన్నది కొందరి అంచనా. ప్రభుత్వం క్యాపెక్స్‌పై అత్యధికంగా దృష్టి సారిస్తుందని, దీనివల్ల విభిన్న రంగాల్లో సామర్థ్యాలు ఉత్తేజితం అవుతాయని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధనా విభాగం హెడ్ శేషాద్రి సేన్ అన్నారు. పెట్టుబడుల మద్దతుతో ఉత్పాదకత పెరిగి తద్వారా ఉపాధి కల్పన, డిమాండు, ఎగుమతులు జోరందుకుంటాయని, వీటన్నింటి ప్రభావం ఆర్థిక వృద్ధిపై ఉంటుందంటున్నారు. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం కాపెక్స్ కోసం రూ.10.2 లక్షల కోట్లు మాత్రమే కేటాయించే ఆస్కారం ఉన్నదని ఇక్రా అంటోంది. మూలధన పెట్టుబడిలో స్వల్ప వృద్ధి ప్రభావం ఆర్థిక కార్యకలాపాల పైన,
జీడీపీ పైన ఉండవచ్చునంటోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-నవంబరు నెలల మధ్య కాలంలో క్యాపెక్స్ 31 శాతం పెరిగి రూ.5.9 లక్షల కోట్లకు చేరింది. 2024 సంవత్సరపు బడ్జెట్ అంచనాల కన్నా ఇది 58.5 శాతం అధికం. వృద్ధి అత్యధికంగా
ఉన్న కారణంగా పెట్టుబడి వ్యయాలు 2023 అక్టోబరులో 14.9 శాతం తగ్గాయి. గత ఏడాది ఏప్రిల్ తర్వాత ఇదే తొలి క్షీణత. కాగా నవంబరులో మాత్రం 1.6 శాతం పెరిగాయి. నెలవారీ సగటు క్యాపెక్స్ రూ.73,210 కోట్లు ఉంది. బడ్జెట్లో నిర్దేశించిన రూ.10 లక్షల కోట్ల లక్ష్యం చేరాలంటే నెలవారీ సగటు రూ.83,400
కోట్లు ఉండాలి. భారత దేశం మౌలికంగా ఇన్‌ఫ్రా కొరత ఉన్న దేశం. ఈ లోటును పూడ్చడానికి ప్రభుత్వం ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఉంటుంది. ఇటీవల వృద్ధి పుంజుకోవడంతో కొన్ని రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులు ఊపందుకున్నాయి. వాటిలో స్టీల్, సిమెంట్, పెట్రోలియం రంగాలున్నాయి.

## ఐసీఐసీఐ బ్యాంక్ లాభం రూ.11,053 కోట్లు

ముంబై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24)లో డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి (క్యూ3) ఐసీఐసీఐ బ్యాంక్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 25.7 శాతం వృద్ధితో రూ.11,052.60 కోట్లకు చేరుకుంది. మొండి బకాయిల కోసం కేటాయింపులు తగ్గడం ఇందుకు దోహదపడింది. కాగా, ఈ క్యూ3లో బ్యాంక్ స్టాండ్ఎలోన్ నికర లాభం 23.6 శాతం పెరిగి రూ.10,272 కోట్లుగా నమోదైంది. గడిచిన మూడు నెలలకు బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 13.4 శాతం వార్షిక వృద్ధితో రూ.18,678 కోట్లకు చేరుకోగా.. నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) మాత్రం 4.43 శాతానికి తగ్గింది. మరిన్ని విషయాలు.. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ దేశీయ రుణాల వృద్ధి 18.8 శాతంగా నమోదు కాగా.. ఇతర ఆదాయం 19.8 శాతం పెరుగుదలతో రూ.5,975 కోట్లకు ఎగబాకింది. గడిచిన మూడు నెలలకు బ్యాంక్ కేటాయింపులు రూ.1,049.37 కోట్లకు తగ్గాయి. గత ఆర్థిక సంవత్సరం లో ఇదే కాలానికి బ్యాంక్ రూ.2,257 కోట్లకు పైగా కేటాయింపులు జరిపింది.

# పాత వాహనాలనే ఈవీలుగా మారిస్తే!

ముంబయి: పాత వాహనాలను తుక్కు కింద మార్చడం కంటే వాటిని విద్యుత్ వాహనాలు (ఈవీ)గా మార్చిన వారికి ప్రోత్సాహకాలివ్వడాన్ని పరిశీలించాలని ఒక నివేదిక ప్రభుత్వానికి సూచిస్తోంది. ప్రస్తుతం 'వాహన తుక్కు విధానం' కింద పాత వాహనాలను తుక్కు కింద ఇచ్చిన వార్కి కొత్త వాహనాల కొనుగోలులో రాయితీ ఉంటోంది. మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ సంస్థ ప్రైమస్ పార్టనర్స్, యూరోపియన్ బిజినెస్ అండ్ టెక్నాలజీ సెంటర్(ఈటీబీ) సంయుక్తంగా కలిసి రూపొందించిన నివేదిక ఏమంటోందంటే.. ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్ (ఐసీఈ) ఆధారిత వాహనాలను విద్యుత్ వాహనాలుగా మార్చడం (రెట్రోఫిట్)లో పలు సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం కనుక ప్రోత్సాహకాలు ఇస్తే, పరిశ్రమ, ప్రజల సహకారంతో వీటిని సులువుగా అధిగమించొచ్చు. 15 ఏళ్లకు పైబడ్డ వాణిజ్య వాహనాలు, 20 ఏళ్లకు పైగా నడుస్తున్న ప్రయాణికుల వాహనాలను రీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే తుక్కు కింద ఇవ్వొచ్చు. అయితే తుక్కు కింద మార్చడం కంటే ఈవీగా మారిస్తే ప్రస్తుత వాహనాల జీవిత కాలం పెరుగుతుంది. 2023లో అంతర్జాతీయ రెట్రోఫిట్ వాహన మార్కెట్ విలువ 65.94 బిలియన్ డాలర్లు (సుమారు రూ.5.47 లక్షల కోట్లు)గా ఉందని అంచనా. 2032 కల్లా ఇది 7.4% వృద్ధితో 125.37 బిలియన్ డాలర్ల (సుమారు రూ.10.40 లక్షల కోట్ల)కు చేరొచ్చు. కొత్త ఈవీలను కొనుగోలు చేయడం కంటే రెట్రోఫిట్ వల్ల పెట్టుబడులపై ప్రతిఫలాల(ఆర్ఓఐ)ను వేగంగా పొందొచ్చు. ముఖ్యంగా మీడియం-




డ్యూటీ ట్రక్కులకు రెట్రోఫిట్ వల్ల బ్రేక్ ఈవెన్ అయిదేళ్లకే రావొచ్చు. కొత్త వాహనాలను కొనుగోలు చేస్తే, బ్రేక్ ఈవెన్ 8 ఏళ్లవరకు పట్టొచ్చు. పాత వాహనాన్ని ఈవీగా మార్చడానికి పెట్టిన ఖర్చు, ఇంధన ఆదా వల్ల ఎంత కాలానికి పూడుతుందన్నదే ఈ బ్రేక్ ఈవెన్‌ను సూచిస్తుంది. వేగవంత బ్రేక్ ఈవెన్ వల్ల వార్షిక ఇంధన ఆదా భారీ స్థాయిలో ఉంటుంది.బస్సులకు సైతం రెట్రోఫిట్ వల్ల బ్రేక్ ఈవెన్ నాలుగేళ్లకే రావచ్చు. కొత్త ఈవీ కొనుగోలు వల్ల ఇది 8 ఏళ్లు పట్టొచ్చు. ప్రస్తుతానికి రెట్రోఫిటింగ్ రంగం పెద్దగా ప్రాచుర్యం పొందకున్నా.. సాంకేతికత సరళీకరణ వల్ల వేగంగా వృద్ధి చెందడానికి మంచి అవకాశాలున్నాయి.

# పారిశ్రామిక, లాజిస్టిక్ వసతులకు డిమాండ్ అదుర్స్

న్యూఢిల్లీ: దేశంలో పారిశ్రామిక, లాజిస్టిక్ వసతులకు డిమాండ్ జోరుగా ఉంది. ఎనిమిది ప్రధాన నగరాల్లో గత ఏడాది డిమాండ్ 8 శాతం పెరిగి చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరిందని రియల్ ఎస్టేట్ కన్సల్టింగ్ సంస్థ సీబీఆర్ఈ చెబుతోంది. 2022లో పారిశ్రామిక లాజిస్టిక్ వసతుల లీజింగ్ 3.6 కోట్ల చదరపు అడుగులుండగా 2023లో అది 3.88 కోట్ల చదరపు అడుగులున్నట్టు తాజా నివేదికలో తెలిపింది. ప్రధానంగా థర్డ్ పార్టీ లాజిస్టిక్ కంపెనీలే (3పీఎల్) ఈ డిమాండుకు కారణమని పేర్కొంది. 2023లో పారిశ్రామిక, లాజిస్టిక్ విభాగం లీజింగ్‌లో ఈ కంపెనీల వాటా 45 శాతం ఉంది. ప్రపంచ ఆర్థిక సవాళ్లను కూడా ఈ రంగాలు తట్టుకుని నిలబడ్డాయనేందుకు ఇది నిదర్శనమని సీబీఆర్ఈ ఛైర్మన్, సీఈఓ (ఆగ్నేయాసియా, పశ్చిమాసియా, ఆఫ్రికా) అన్షుమన్ మాగజైన్ అన్నారు. ఈ-కామర్స్, రిటైల్, తయారీ రంగ కంపెనీలు సరఫరా వ్యవస్థ కార్యకలాపాలను 3పీఎల్ కంపెనీలకు ఔట్‌సోర్సింగ్ ఇవ్వడమే అవి అధిక మొత్తంలో స్థలా లు లీజింగ్ తీసుకోవడానికి కారణమని ఆయన చెప్పారు. స్టోరేజి అవసరాలు, వ్యయ నియంత్రణ, కార్మిక శక్తిని సమీకరించడంలో గల కష్టాల నుంచి బయటపడేందుకే పెద్ద కంపెనీలన్నీ ఔట్‌సోర్సింగ్‌కు



ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెబుతున్నారు. ఇంజనీరింగ్, తయారీ రంగ కంపెనీలో మొత్తం లీజింగ్‌లో 17 శాతం వాటా కలిగి ఉన్నాయి. అధిక నాణ్యత గల స్థలాలకు డిమాండ్ పెరగడంతో అలాంటి ప్రదేశాల్లో భూమి వ్యయాలు, అద్దెలు కూడా పెరిగాయని సీబీఆర్ఈ తెలిపింది. నగరాలవారీగా చూస్తే పారిశ్రామిక, లాజిస్టిక్ స్థలాల డిమాండ్ ముంబైలో చారిత్రక గరిష్ఠస్థాయిలో ఉంది. 2023లో ముంబైలో 99 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని లీజింగ్‌కు తీసుకున్నారు.

# కొరవడిన పర్యవేక్షణ

చిత్తూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చెక్‌పోస్టులు(తనిఖీ కేంద్రాలు) కీలకం.. వీటి ద్వారా ఏటా రూ.కోట్ల ఆదాయం సమకూరుతోంది.. అలాంటి వాటిల్లో నిఘా కొరవడింది.. మొత్తం 27 చెక్‌పోస్టుల ద్వారా వ్యవసాయ అనుబంధ ఉత్పత్తుల తరలింపుపై సెస్ వసూలు చేస్తుంటారు.. వీటి మీదుగా నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి.. సిబ్బంది వాటిని ఆపి రవాణా అవుతున్న ఉత్పత్తులు, వాటి విలువను బేరీజు వేసి సెస్ మొత్తాన్ని చెల్లించకపోతే వసూలు చేయాలి.. ఇంతటి కీలకమైన చెక్‌పోస్టులపై నిఘా కొరవడింది.ప్రస్తుతం జిల్లాలో మార్కెటింగ్ శాఖ పరిధిలో అమలవుతున్న విధానంలో కేంద్రాల్లో సిబ్బంది చెప్పిందే లెక్క తప్ప.. ఇతర తనిఖీ మార్గాలు లేవు. నిఘా నేత్రాలు(సీసీ కెమెరాలు), వాటి అనుసంధానం ద్వారా ఆయా మార్గాల మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు, చెక్‌పోస్టుల వద్ద ఆగుతున్నవి ఎన్ని? వాటి నుంచి రుసుములు వసూలు, సిబ్బంది పనితీరు తదితర ప్రక్రియలను అధికారులు నేరుగా చూసే వీలుంటుంది. తద్వారా లోపాలు, అక్రమాలు అరికట్టవచ్చు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు జిల్లా సరిహద్దు కావడంతో పెద్దఎత్తున పంట ఉత్పత్తులు రవాణా అవుతుంటాయి. కొందరు దీన్ని ఆసరాగా చేసుకుని సెస్ చెల్లించకుండానే అడ్డదారుల్లో తరలిస్తుం టారు. ఇలాంటి సమయాల్లో చెక్‌పోస్టుల సిబ్బంది అడ్డుకుని సెస్ కట్టించుకోవాలి.




కాగా ఆయా చెక్‌పోస్టుల పరిధిలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ మార్కెట్ కమిటీల ఆదాయానికి గండి కొడుతున్నారనే బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. మార్కెట్ కమిటీల చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఏళ్లుగా దస్త్రాల్లోనే ఉంది తప్ప అడుగు ముందుకు పడలేదు. ప్రభుత్వం దృష్టి సారించి తగిన నిర్ణయం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తే మార్కెట్ కమిటీలకు ఆదాయం పెరగనుంది. అదే సమయంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసే వీలుంది.

# అంగన్‌వాడీల ఆగ్రహ జ్వాల



కాకినాడ:అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి, సచివాలయ ఉద్యోగులతో నిర్వహించడంపై అంగన్‌వాడీ సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోం దని గళమెత్తారు. జగన్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు, అణిచివేతలకు పాల్పడినా.. సమ్మె ఆపేది లేదన్నారు. మూడురోజులుగా ధర్నాచౌక్ వద్ద నిరసన శిబిరం నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి ప్రదర్శనగా జడ్పీ కార్యాలయానికి చేరుకుని, ఆందోళన చేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబీరాణి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో తాళాలు పగులగొట్టించడం సిగ్గు చేటన్నారు. విలువైన వస్తువులు పోతే ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జడ్పీ సీఈవో ఏ.రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీకి సంతాపం తెలిపారు.తెదేపా, జనసేన, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. జనసేన పీఏసీ సభ్యుడు, కాకినాడ గ్రామీణ ఇన్‌ఛార్జి పంతం నానాజీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్(బాబీ), తదితరులు సంఘీభావం తెలిపారు.

# గుంతలు పూడ్చి జనసైనికుల నిరసన

సామర్లకోట:సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని జనసేన పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి హెచ్చరించారు. గుంతలతో ప్రమాదకరంగా మారిన సామర్లకోట-కాకినాడ ప్రధాన రహదారి దుస్థితిపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. గుంతలు పూడ్చుదాం.. ప్రాణాలకు కాపాడుదాం.. అనే కార్యక్రమాన్ని జనసేన నాయకులు నిర్వహించారు. మండలంలోని వీకే రాయపురం నుంచి మాధవపట్నం వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి గుంతలు పూడ్చి నిరసన తెలియజేశారు. నిద్రపోతున్న ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకే ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని



రామస్వామి పేర్కొన్నారు. సుంకర కృష్ణవేణి, పిట్టా జానకి రామయ్య, పెంకే వెంకటలక్ష్మి, పిల్లా శ్రీను, పన్నీరు వెంకటేశ్వరరావు, మంచెం సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి



తెనాలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఒక హామీ ఇచ్చి, తరవాత మరొకటి చేస్తున్నారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఆయనతెనాలిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల నిరసనకు మద్దతు తెలిపి మాట్లాడారు. వారితో కూర్చొని మాట్లాడితే పరిష్కారమయ్యే సమస్యలకు కూడా ఘర్షణ వాతావరణానికి తెరదీశారన్నారు. రాజధాని అమరావతి రైతులతో కూడా ఇలానే వ్యవహరించారని మండిపడ్డారు. ఘర్షణ అంటే సీఎంకు ఇష్టమని, అంగన్‌వాడీల సమస్యలపై కూడా బటన్ నొక్కితే సరిపోయేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. అంగన్‌వాడీలు క్షేత్ర స్థాయిలో అందించే సేవలు వెలకట్టలేనివన్నారు. అలాంటి వారిని రోడ్డెక్కెలా చేయడం దురదృష్టకరమన్నారు. పొరుగు రాష్ట్రంలో ఇస్తున్న వేతనాలు ఇవ్వాలని వారు కోరడంలో న్యాయముందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జనసేన పార్టీ నేత పవన్‌కల్యాణ్ అంగన్‌వాడీల సమస్యలపై సానుకూలంగా స్పందించారని, అండగా ఉంటామని తెలిపారు. తెదేపా, జనసేన ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆర్థిక అంశాలను సామరస్యంగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో వైకాపా ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తల నిరసనకు ఆయన సంఘీభావం తెలిపారు.

# కొత్తది వేయరు.. ఉన్నది బాగు చేయరు!

తెనాలి:విజయవాడ-తెనాలి మార్గంలో, పట్టణ శివారు కఠెవరం గ్రామం నుంచి తెనాలి వరకు సుమారు కిలోమీటన్నర రోడ్డు గుంతలతో అత్యంత అధ్వానంగా ఉంది. అటు నుంచి ఇటు ఆటోనగర్ నుంచి తెనాలి వైకుంఠపురం వరకు ప్రతిపాదిత నాలుగు వరుసల రోడ్డులో ఇదొక భాగం. వైకుంఠపురం నుంచి తెనాలి బస్టాండ్ సమీపం వరకు రోడ్డు పూర్తి కాగా, అక్కడి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. బస్టాండ్ వద్ద నుంచి ఆటోనగర్ వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర నాలుగు వరుసల రోడ్డు విస్తరణ పనులు రూ.46 కోట్ల అంచనాలతో 2018వ సంవత్సరంలో మొదలై నేటికీ పూర్తి కాలేదు. ఆ విషయం అటుంచితే ఎలాగూ కొత్త రోడ్డు వేస్తున్నామన్న భావనతో మరమ్మతులూ చేపట్ట లేదు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత నాలుగున్నర సంవత్సరాలుగా చిన్న చిన్న గుంతలను కూడా పూడ్చక పోవడంతో, అవన్నీ అగాధాలుగా మారాయి. విజయవాడ, మంగళగిరి, దుగ్గిరాల నుంచి తెనాలి మీదుగా వేమూరు, పొన్నూరు, రేపల్లె నియోజకవర్గాలకు రాకపోకలు సాగించడానికి ఈ మార్గమే కీలకం. సాధారణ వాహనాలతో పాటు వివిధ మిల్లులు, ఇతర వాణిజ్యాలకు సంబంధించిన భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ క్రమంలో కఠెవరం నుంచి తెనాలి



వైపు వచ్చే మార్గం అత్యంత అధ్వానంగా మారింది. దీనితో కొంత వరకు బాగున్న రెండో మార్గం (తెనాలి-కఠెవరం) మీదే అంటే ఒక వైపే రాకపోకలు సాగుతుండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు కొన్ని నెలల కిందట కొన్ని గుంతల్లో డస్ట్ తోలించారు. వాటి ఫలితం కొద్ది రోజులే నిలిచింది. ఈ క్రమంలో నవంబరు 18న ఈ రోడ్డులోనే ఒకే వైపు ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఢీకొని తెనాలి పట్టణ వాసి ఒకరు, గుంటూరు నివాసి మరొకరు ప్రాణాలు విడిచారు.

# ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..?

చిత్తూరు : చిత్తూరు ప్రభుత్వాసుపత్రి జిల్లావ్యాప్తంగా ఎంతో మందికి పురుడు పోసింది.. విపత్కర సయయాల్లో ఎందరో ప్రాణాలు కాపాడింది.. జిల్లా నలుమూలల్లోని ప్రజలకు పైసా ఖర్చు లేకుండా ఉచిత వైద్యం అందించి ఎంతో గుర్తింపు పొందింది.. అలాంటి ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ప్రభుత్వానికా..? లేక అపోలో సంస్థకా..? అనే ప్రశ్న అందరిలోనూ మెదులుతోంది.. దీనిపై గుట్టుచప్పుడు కాకుండా జరుగుతోన్న మంతనాలపై సర్వత్రా చర్చనీయాంశమైంది. 2015-16లో ప్రభుత్వాసుపత్రిని అపోలో సంస్థకు మూడేళ్ల ఒప్పందం ప్రాతిపదికన ఇచ్చారు. వారం రోజుల వ్యవధిలోనే ఆ ఒప్పందాన్ని 33 సంవత్సరాలకు పెంచారు. అప్పటి నుంచే ప్రభుత్వాసు పత్రిపై అక్కడి వైద్యాధికారులు, సిబ్బంది పట్టు పూర్తిగా కోల్పోయారు. చివరకు ప్రభుత్వ వైద్యులు, అధికారులు సైతం అపోలో సంస్థకే సహకరించే పరిస్థితి. ఉద్యోగ విరమణ పొందిన అనంతరం అపోలో గూటికే చేరాలనే కారణంతో ఏటా ప్రభుత్వాసుపత్రి ఉద్యోగుల సంఖ్య తగ్గుతున్నా ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేకపోయారు. ఆయా అధికారుల తీరుతో వందల్లో ఉన్న ప్రభుత్వ వైద్యుల సంఖ్య ప్రస్తుతం పదుల్లోకి చేరింది. ఇద్దరి మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదనేది బహిరంగ సత్యం. ఇలాంటి పరిస్థితుల్లో గత నెలలో ఉన్నతాధికారుల ఆదేశాలతో త్రిసభ్య కమిటీ ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన విషయం విదితమే. ఆ సమయంలో ప్రభుత్వ-అపోలో ఆస్పత్రిలో ఎన్నో లోపాలు ఉన్నట్లు సదరు కమిటీ గుర్తించింది. రక్తపరీక్ష ల్యాబ్‌లలో థైరాయిడ్, డెంగీ, మరికొన్ని పరీక్షలు చేయడం లేదని నిర్ధరించారు. ఖరీదైన యంత్రాలు ఉన్నా వినియోగించట్లేదని, వాటి మరమ్మతులూ చేయట్లేదని తేలింది. ఉన్నతాధికారులకు నివేదించి మార్పు తెస్తామని బృంద సభ్యులు వివరించారు. ఆ సమయంలో ప్రభుత్వాసుపత్రిపై ఒక్కరికే పెత్తనం ఉండేలా చూడాలని అపోలో కమిటీకి విన్నవించింది. ఈ విషయం ఆనోటా, ఈనోటా పడడంతో జిల్లా వాసుల్లో ఆందోళన నెలకొంది. ఎన్నో ఏళ్ల




నుంచి ప్రజలకు సేవలు అందించిన ఆస్పత్రి అపోలో సంస్థకు వెళ్తే ఉచిత వైద్యం అందని ద్రాక్షేనని వాదనలు వినిపిస్తున్నాయి. ఇటీవల విజయవాడలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో చిత్తూరు ప్రభుత్వాసుపత్రిపై పెత్తనం ఎవరికి..? అనే చర్చ రావడం.. డిసెంబరులో అపోలో సంస్థ పెద్దలు వస్తే మళ్లీ చర్చించాలని నిర్ణయించడంతో ప్రభుత్వాసుపత్రి ఉద్యోగులతో పాటు జిల్లా వాసుల్లోచర్చ నెలకొంది.గుట్టుచప్పుడు కాకుండా మంతనాలు..?: ప్రభుత్వాసుపత్రిని పూర్తిగా అపోలో సంస్థకే కట్టబెట్టాలని రహస్యంగా మంతనాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నిర్ణయాన్ని ఒకట్రెండు వారాల్లో ప్రకటించే అవకాశాలు ఉందని తెలిసింది. దీనిపై ఇప్పటికే ప్రభుత్వాసుపత్రిలోని అధికారులు, సిబ్బందిలో కలవరం ఒపింది. ఆస్పత్రిని అపోలోకు కట్టబెడితే.. ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రజలకు ఉచిత వైద్య సేవలు సైతం ఇకపై ప్రశ్నార్థకమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉచిత వైద్య సేవలు అవసరమైతే ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళనా లేకపోలేదు. ఏళ్ల చరిత్ర ఉన్న ప్రభుత్వ ఆస్పత్రి ప్రైవేటు పరమవుతున్నా.. ఏ ఒక్కరూ గొంతెత్తకపోవడం బాధాకరమని ఆస్పత్రి వర్గాలు అంటున్నాయి.

# ఈ ముప్పు.. సర్కారుదే ఆ తప్పు!



రాజమహేంద్రవరం: సాగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి కృషిచేస్తున్నామంటూ ముఖ్యమంత్రి మొదలు ఎమ్మెల్యేల వరకు ప్రకటనలు గుప్పిస్తుంటారు..క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆ పరిస్థితి కనిపించదు. తుపాను వస్తోందని హెచ్చరికలు మాత్రం చేసుంటారు.. రైతులు నష్టపోకుండా ముందస్తు కార్యాచరణ కానరాదు. వైకాపా ప్రభుత్వం వచ్చాక నీటి వనరుల నిర్వహణపై నిర్లక్ష్యం చూపడంతో రైతులకు వేదన తప్పడంలేదు. డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉండటంతో ఇటీవల తుపానుతో పొలాలను ముంచేసిన నీరు నేటికీ దిగక పంటలను కోల్పోవాల్సి వచ్చింది.మిగ్‌జాం తుపానుతో కురిసిన భారీ వర్షాలకు లక్షల ఎకరాల్లోని వరి చేలు ముంపునకు గురై తటాకాలను తలపించడం అందరినీ కలచివేసింది. కొన్ని చోట్ల 20 రోజుల వరకు నీరు లాగే పరిస్థితి లేదు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 1047 ప్రధాన, మధ్య, చిన్న తరహా, రెవెన్యూ డ్రెయిన్లు 2,826 కి.మీ పొడవున ఉన్నాయి. పూడిక పేరుకుపోవడానికి తోడు ఆక్రమణలతో ముంపు నీరు ముందుకు పారడంలేదు. దీంతో డ్రెయిన్లలోని నీరంతా పొలాల్లోకి విరుచుకుపడ్డంతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. గోదావరి తూర్పు డెల్టా పరిధిలో 691, మధ్య డెల్టాలో 3,149, ఏలేరు ఇరిగేషన్ డివిజన్ పరిధిలో 126 ఆక్రమణలను గతంలోనే గుర్తించినా చర్యలు తీసుకోలేదు. చింతలమోరి-కేశవ దాసుపాలెం సరిహద్దు నుంచి కరవాక వరకు 23 కి.మీ. మేర విస్తరించిన శంకరగుప్తం మేజరు కాలువ నిర్లక్ష్యానికి గురైంది. దీనిలోకి పొన్నమండ- 1, 2, కూనవరం, పేములకాలువ, కత్తిమండ, వేపచెట్టు (మీడియం డ్రెయిను), అంతర్వేది-1 మైనరు డ్రెయిన్ల నుంచి 40 వేల ఎకరాలకు చెందిన మురుగు నీరు చేరి కరవాక వద్ద వైనతేయ నదిలో కలుస్తుంది. ప్రస్తుతం తిరిగి డ్రెయిన్‌లోకే చేరుతున్నాయి. వందల ఎకరాల్లోని కొబ్బరి చెట్లు చనిపోతున్నాయి. ఏటా చేలు ముంపునకు గురవుతున్నాయి. కేశనపల్లి నుంచి చింతలమోరి-కేశవదాసుపాలెం సరిహద్దు వరకు 16.4 కి.మీ. డ్రెడ్జింగ్ చేయాల్సి ఉంది. రూ.12 కోట్లతో ప్రతిపాదనలు వెళ్లినా మోక్షం లేదు.

# ప్రపంచ ఔషధశాలగా భారత్

పొన్నూరు,:దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందడంతోపాటు ప్రపంచ దేశాలకు భారతదేశం ఔషధశాలగా పేరొందుతోందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే అన్నారు.చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ ప్రాక్టీసెస్ ఇన్నోవేషన్ ఇన్ గ్లోబల్ హెల్త్‌కేర్ అనే అంశంపై మూడు రోజులు జరిగే అంతర్జాతీయ సదస్సునుప్రారంభించారు. ఈ సదస్సును కొలాబరేటివ్ బ్లెండింగ్ ఆఫ్ ఐడియాస్ అండ్ ఇన్‌సైట్స్ టు ఎంపవర్ ఫార్మాసిస్ట్స్ టువర్డ్స్ ఏ హెల్తియర్ వరల్డ్ అనే ఇతివృత్తంతో నిర్వహించగా ఆయన మాట్లాడారు. కరోనా అనంతరం ఫార్మారంగానికి మరింత ప్రాధాన్యం పెరిగిందన్నారు. మరో ముఖ్య అతిథి యూఎస్ఏలోని థింక్ రోమన్ వెంచర్స్, అవెండా ఇన్నోవేషన్స్ ఎండీ డాక్టర్ అశ్విని ధార్ మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మానవ శరీరంలో చోటు చేసుకుంటున్న అనేక రుగ్మతల నివారణకు సమర్థమైన ఔషధం అందించాల్సిన




బాధ్యత ఫార్మాసిస్టులదేనన్నారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ చంద్రశేఖర్, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు, వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 1000మందికి పైగా హాజరయ్యారు.

# పగలు రెక్కీ... రాత్రి చోరీలు



తెనాలి: పగటి సమయంలో ద్విచక్ర వాహనంపై సంచరిస్తూ రెక్కీ నిర్వహించి, అనువుగా ఉన్న దుకాణాలను గుర్తించి రాత్రి సమయంలో చోరీలు చేస్తున్న బృందాన్ని తెనాలి గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్లో గురువారం సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు. హోటల్‌లో పని చేస్తూ ఉండే గుంటూరుకు చెందిన బాలుడు, ఆటో డ్రైవర్ భవానీశంకర్, డిగ్రీ విద్యార్థులైన అనిల్‌కుమార్, చైతన్య చెడు అలవాట్లకు బానిసలుగా మారారు. ఈ క్రమంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. సులువుగా నగదు సంపాదించేందుకు చోరీలు మొదలు పెట్టారు. బాలుడు ఇటీవల నందివెలుగు కూడలిలోని హోటల్‌లో పనికి కుదిరాడు. మిగిలిన ముగ్గురు కూడా అక్కడకు చేరి పగలు పరిసరాల్లో రెక్కీ చేసి, రాత్రి సమయంలో దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీలు చేయడం ప్రారంభించారు. కొద్ది రోజుల వ్యవధిలోనే నందివెలుగు, కొలకలూరు, ఖాజీపేట, సంగంజాగర్లమూడి గ్రామాల్లోని ఆరు దుకాణాల నుంచి అల్యూమినియం వంట సామగ్రి, నూనె డబ్బాలు, బియ్యం బస్తాలు, ఇతర వస్తువులు దొంగిలించారు. వరుసగా చోరీలు జరుగుతుండటంతో నిఘా ఉంచిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2 లక్షల విలువైన వస్తువులను, చోరీలకు ఉపయోగించిన ఆటో, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. బాలుడిని జువైనల్ హోంకు తరలించారు.

## సామూహిక ఆత్మహత్యలపై వారణాసి పోలీసులు విచారణ

మండపేట: మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు అతని భార్య, ఇద్దరు కుమారులు ఇటీవల ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో సామూహిక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై ఆ రాష్ట్రంలోని వారణాసి దశాసోమేద్ స్టేషన్ పోలీసులు స్థానికంగా విచారణ చేపట్టారు. తొలుత మండపేట పట్టణ పోలీస్టేషనుకు చేరుకొని ఇక్కడి సిబ్బంది సహకారంతో కొండబాబు కుటుంబం నివాసం ఉండే సత్యశ్రీ రోడ్డులోని ఇంటి వద్దకు వెళ్లి స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం సూసైడ్ నోట్‌లో రాసిన విధంగా కుమారులు పని చేసిన సెకండ్ హ్యాండ్ వాహనాలు విక్రయించే దుకాణాలకు వెళ్లగా సంబంధిత యజమానులు పరారీలో ఉన్నారు. అనంతరం తాపేశ్వరంలో ఉంటున్న దుకాణంలో పని చేసిన మహిళ ఇంటికి వెళ్లగా తాళం వేసి కనిపించింది. చేతి రాత ఆధారంగా కొన్ని బ్యాంకు దస్త్రాలను వారు పరిశీలన చేయనున్నట్లు తెలిసింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**